


# మధ్యాహ్నమైనా తెరుచుకోని సచివాలయాలు




కోసలనగరంలో మధ్యాహ్నం 12 గంటలకు కూడా తెరుచుకోని సచివాలయం
మూతబడిన రైతు భరోసా కేంద్రం

విజయపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: మండలంలో సచివాలయాలు మధ్యాహ్నం అయినా తెరుచుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండలంలో సచివాలయాలు ఎప్పుడు తెరుచుకుంటాయో తెలియని పరిస్థితి ఎదురవుతున్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలంలోని కోసలనగరంలో మంగళవారం మధ్యాహ్నం 12.30 గంటల వరకు కూడా తెరుచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో రైతు భరోసా కేంద్రం కూడా తెరుచుకోవడం లేదని, వారి కోసం ప్రజలు ఎదురు చూసి ఇంటికి వెళుతున్నామని వాపోతున్నారు. బయో మెట్రిక్ హాజరు కూడా ఎక్కడ నుంచి వేస్తున్నారు, ఎప్పుడు వస్తున్నారు, ఎప్పుడు వెళుతున్నారు..తెలియడం లేదని, ఈ విషయమై జిల్లా అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు. మండలంలో 11 సచివాలయాల్లో ఇదే తీరు కొనసాగుతున్నదని ఆరోపించారు.ఆధార్ కోసం, ధృవీకరణ పత్రాల కోసం తిరుగుతుంటే కనీసం సరైన సమాధానం కూడా చెప్పడం లేదని, వారాల పాటు తిప్పిస్తున్నారని వాపోతున్నారు. ఎంపీడీవో రాజేంద్రను వివరణ కోరగా కోసలనగరం సచివాలయంలో ముగ్గురు సర్వే నిమిత్తం వెళ్లారని, మిగిలిన సిబ్బంది ఎక్కడ వెళ్లారో తెలియడం లేదన్నారు.

### త్రిసభ్య కమిటీ ముందు

# జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్

### తన వద్ద ఉన్న ఆధారాలు కమిటీకి అందజేత



రైల్వే కోడూరు ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)

రైల్వే కోడూరు నియోజకవర్గ ఎమ్మెల్యేపై కోడూరు పట్టణంలో పనిచేస్తున్న ఒక మహిళా ఉద్యోగి తనను లైంగిక వేధింపులకు గురి చేశాడని ప్రచార మాధ్యమాలలో తెలియజేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారం రోజుల క్రితం త్రిసభ్య కమిటీని వేసి విచారించవలసిందిగా ఆదేశించారు. త్రి కమిటీ సభ్యులు సభ్యులు విజయవాడ ఇంద్రకీలాద్రి దేవస్థానం బోర్డు సభ్యులు తంబళ్లపల్లి రమాదేవి, అనంతపురం జిల్లా కార్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ టి సి వరుణ్, ఎంఎస్ ఎంఈ చైర్మన్ శివశంకర్ మంగళవారం రైల్వేకోడూరు పట్టణంలోని రాజు కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ను పిలిపించి విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమం మొదట 11 గంటల సమయంలో కార్యకర్తలతో సమావేశమై మాట్లాడుతున్న సందర్భంలో ఒంటిగంట మధ్యలో ఉన్నట్లుండి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అతివేగంగా త్రిసభ్య కమిటీ ముందుకు చేరుకుని తన వద్ద ఉన్న వివరాలను కమిటీకి అందజేశారు. అదేవిధంగా ఆ పార్టీకి చెందిన 45 మంది కార్యకర్తలను విడివిడిగా ప్రశ్నించారు. ఉదయం 11గంటలకు ప్రారంభమైన కమిటీ సమావేశం సాయంత్రం 6గంటలకు ముగిసింది. అనంతరం విచారణ కమిటీ సభ్యులు వరుణ్, శివశంకర్, రమాదేవిలు విలేకరులతో మాట్లాడుతూ విచారణ వివరాలను రాష్ట్ర జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

**తన వద్ద వున్న ఆధారాలను కమిటీకి అందజేసా : ఎమ్మెల్యే**

ఎమ్మెల్యే అరవ శ్రీధర్ విలేకరులతో మాట్లాడుతూ విచారణ కమిటీ ముందు తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన తాను చెప్పిన వివరాలతో పాటు తన వద్ద ఉన్న ఆధారాలను త్రిసభ్య కమిటీకి అందజేసినట్లు అరవ శ్రీధర్ విలేకరులకు తెలియజేశారు.

**ఎట్టకేలకు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై కేసు నమోదు**

తిరుపతి జిల్లా రైల్వేకోడూరు ఎమ్మెల్యే తనను లైంగిక వేధింపులకు గురి చేశాడని, కేసు నమోదు చేయాలని ఒక మహిళా ఉద్యోగి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడుకు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశారు. ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆదేశాలతో ఎట్టకేలకు మంగళవారం రైల్వేకోడూరు టౌన్ సిఐ చంద్రశేఖర్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై బిఎంఎస్ 318(2), 318(4), 351 (2) సెక్షన్ల కింద కేసు చేశారు. ఈ మేరకు సిఐ విలేకరులతో మాట్లాడుతూ ఎస్‌పి ఆదేశాల మేరకు ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# బరితెగించిన ఎంబీయూ



### విద్యార్థినేతల కిడ్నాప్ -సకాలంలో స్పందించిన పోలీసులు

తిరుపతికలెక్టరేట్, ఫిబ్రవరి 3ప్రభాతవార్త:

చక్కటి విద్యాబుద్దులు నేర్పి సమాజంలో ఉన్నతపౌరులుగా తీర్చిదిద్దాల్సిన సరస్వతినిలయాన్ని వ్యాపారకేంద్రంగా మార్చుకుని ఫీజుల పేరుతో దండుకుంటున్న మోహన్‌బాబు యూనివర్సిటీ యాజమాన్యం ఎట్టకేలకు విలువలు దిగజారి బరితెగించింది. విద్యార్థులు,తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న న్యాయసమ్మతమైన సమస్య లపై పోరాటానికి సిద్దమై కలెక్టరేట్‌కు వెళుతున్న విద్యార్థి నేతలను సినిమా ఫక్కీలో అపహరించి తీసుకెళ్ళడంతో ఎంబియూ రౌడీయిజం బహిర్గతమైంది. ఈ సంఘటనతో విద్యార్థిలోకం మేల్కొని కదం తొక్కింది. న్యాయం కోసం ఏకంగా వామపక్షపార్టీలు, విద్యార్థి సంఘాలు ఐక్యంగా కదలడంతో కిడ్నాపర్ల చెరనుండి విద్యార్థి నేతలకు విముక్తి లభించింది. ఈ సంఘటన మంగళవారం మధ్యాహ్నం జరగడంతో తిరుపతినగరం . అసలు విద్యార్థి నేతలు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్ ,ఎస్ఎఫ్ఐ ఎస్వీ యూనివర్సిటీ నాయకుడు వినోద్‌లను ఎంబియూ అపహరించుకెళ్ళాల్సిన ఆగత్యం ఏమనేది ఇప్పుడు పోలీసువర్గాల్లో ఇటు మేధావివర్గాల్లో ఆలోచన చేయించేలా మారింది. సినీ నటుడు మోహన్ బాబు చంద్రగిరి పరిధిలోని ఎ.రంగంపేటలో ఎంబియూను నిర్వహిస్తున్నాడు. ఆ యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలపై విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అందిన ఫిర్యాదులు,వినతులతో న్యాయం కోసం విద్యార్థి సంఘాలు తిరుపతి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించే పనిలో కదిలింది. ర్యాలీగా వెళుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్, ఎస్ఎఫ్ఐ ఎస్వీ యూనివర్సిటీ నాయకుడు వినోద్‌పై కలెక్టర్ కార్యాలయం వద్ద సినీ నటుడు మోహన్ బాబు అనుచరులుగా ఉన్న 30 మంది వేర్వేరు వాహనాలలో సినిమారీల్‌ను తలపించేలా ముందుకు ఉరికారు. అక్కడికక్కడే ఇద్దరు నేతల్ని వాహనాల్లో ఎత్తుకెళ్ళారు. దీంతో విద్యార్థులు మరింతగా




రెచ్చిపోయారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సమాచారం తెలుసుకున్న సిపిఎం నేత కందారపు మురళి వెంటనే రంగంలోకి దిగారు. కిడ్నాప్‌కు గురైన విద్యార్థులను కాపాడేందుకు పోలీసు అధికారులను సంప్రదించారు. వెంటనే జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు అదనపు ఎస్పీ రవిమనోహరచారికి ఆదేశాలిచ్చారు. ఆయన వెంటనే బలగాలతో ఎంబియూ ప్రాంతానికి చేరుకుని కిడ్నాప్‌కు గురైన ఇద్దరు విద్యార్థినేతలను రక్షించి వారి చెర నుండి తీసుకువచ్చారు. విద్యార్థి నాయకులకు అపాయం తలపెడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని మోహన్ బాబుకు కందారపు మురళి హెచ్చరిక చేశారు. యూనివర్సిటీలో తప్పులు సరిదిద్దుకోమంటే దాడికి పాల్పడతారా అని ప్రశ్నించారు. అంతేగాక వెంటనే విద్యార్థులను పోలీసులు కాపాడటంతో తిరుచానూరు పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు చివరకు ఎంబియూ నిర్వాహకులు మోహన్‌బాబు, విష్ణులపై కేసు నమోదు చేశారు.ఈ సంఘటనను పలువురు రాజకీయనేతలు, విద్యార్థిసంఘాలు తీవ్రంగా తప్పుపట్టాయి.

**-తక్షణం అరెస్టు చేయాలి: విద్యార్థి సంఘాల నేతల కిడ్నాప్**

హేయమైన చర్యఅని, ఇందుకు కారణమైన మోహన్ బాబు, మంచు విష్ణు లను తక్షణం అరెస్టు చేయాలని ,మోహన్ బాబు కు ఇచ్చిన పద్మశ్రీ అవార్డును వెనక్కి తీసుకోవాలిసిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాయపనేని హరికృష్ణ డిమాండ్ చేశారు.శ్రీ విద్యానికేతన్ లో అనేక సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలకు సిద్ధమైన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, ఎస్వీయూ నాయకుడు వినోద్ లను శ్రీ విద్యానికేతన్‌కు చెందిన కొందరు గూండాలు దాడి చేసి దౌర్జన్యం గా కిడ్నాప్ చేసి తమ వాహనాల్లో తీసుకువెళ్లడం హేయమైన చర్యగా తెలిపారు.

**గూండాలుగా మారిన వారిని అరెస్టుచేయాలి: కందారపు మురళి**

సినీ నటుడు మోహన్ బాబు గుండాలచే విద్యార్థి నాయకులపై దౌర్జన్యం, కిడ్నాప్ విషయాన్ని సిపిఎం నేత కందారపు మురళి తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కందారపు మురళి విజ్ఞప్తి చేశారు. విద్యార్థి నాయకులకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. గూండాలుగా మారిన వారిని అరెస్టుచేయాలని డిమాండ్ చేశారు.

### కిడ్నాప్ కేసు

*మోహన్ బాబు యూనివర్సిటీ లో ఫీజుల దోపిడీ పై నిరసనను దిగిన ఇద్దరు విద్యార్థి నేతలను కిడ్నాప్ చేసిన మోహన్ బాబు కాలేజీ యాజమాన్యం, బౌన్సర్లపై తిరుచానూరు పోలీసులు కేసు నమోదు చేశారు. క్రైమ్ నంబర్ 23/2026 అండర్ సెక్షన్ 191(2), 115(2), 140(1), 126(2), 351(2), రెడ్ విత్ 190, 61(2) బి ఎన్ ఎస్ అఫ్ తిరుచానూరు పి ఎస్ నిందితులుగా ఏ 1 సతీష్, ఏ 2 మోహన్ బాబు, ఏ 3 మంచు విష్ణుమరో 20 మంది పైన తిరుచానూరు పోలీసులు కేసు నమోదు చేశారు*

### విద్యార్థినేతల అపహరణ కేసుపై తీవ్రస్పందన

### -గంట వ్యవధిలో ఛేధన



తిరుపతి,పిబ్రవరి 3ప్రభాతవార్త:

తిరుపతిలో మంగళవారం జరిగిన విద్యార్థి నాయకుల అపహరణ ఘటనను జిల్లా యస్పీ లంకెల సుబ్బరాయుడు తీవ్రంగా తీసుకున్నారు. సంఘటన జరిగిన వెంటనే అదనపు ఎస్పీ రవి మనోహరచారి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేశారు.

గంట వ్యవధి లో కిడ్నాప్ కాబడిన విదార్థి సంఘం నాయకులు అక్బర్ ,వినోద్ లను రక్షించారు. చెరనుండి విముక్తికల్పించి పోలీసులు తీసుకువచ్చారు. కిడ్నాప్ చేసిన వారి తో పాటు వాహనాలు కూడా అదుపులోకి తీసుకొన్నారు. కిడ్నాప్ చేసిన వారితో పాటు చేయించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు.

### నెట్ జీరో ప్రాంగణాలుగా

# సంక్షేమ హాస్టళ్ళు

### - ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం



చిత్తూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

జిల్లాలోని 113 సంక్షేమ హాస్టళ్లల్లో 'నెట్ జీరో ప్రాంగణం'గా రూపాంతరం చేసే కార్యక్రమం అమలుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని నాగార్జున ఐఎఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ సంక్షేమ హాస్టళ్ళలో నెట్ జీరో విధానం అమలుపై సాంఘీక, గిరిజన, బీసీ, మైనార్టీ, సర్వశిక్షాభియాన్, ఆర్అండ్‌డి, పంచాయతీరాజ్ ఎస్ఇలు, ఇతర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంక్షేమ హాస్టల్‌లో కచ్చితంగా ఆర్‌ఓ ప్లాంట్, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, హాస్టల్ పైన సోలార్ లైటింగ్, కిచెన్ గార్డెన్ వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. సంక్షేమ హాస్టళ్ళలో ఏమి వున్నాయి! ఏమి లేవు! అనే విషయాలపై ఈ నెల 6వ తేదీలోపు నివేదికలు సిద్ధం చేసి సమర్పిస్తే నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం కింద హాస్టళ్ళ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ, పునరుత్పత్తి, శక్తి సామర్థ్యాం పెంపొందించే విధానాలు అమలు చేయాలన్నారు. అలాగే వంటగది వ్యర్థాలు, మిగిలిన ఆహారంను కంపోస్టింగ్ ద్వారా ఎరువుగా మార్చు, వర్షపు నీరు శోషణా పిట్లు, స్నాన, బట్టలు ఉతికే నీరు సేకరించి శోషనా పిట్లలోనికి పంపడం తదితరాలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్ళలో మరుగుదొడ్ల నిర్మాణం, డోర్ల నిర్మాణం పనులకు ఒకొక్క హాస్టల్‌కు రూ.50 వేలు మంజూరు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా సాంఘీక సంక్షేమశాఖ అధికారి విక్రమ్‌కుమార్‌రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రావు, ఆర్అండ్‌బి ఎస్ఇ ప్రసన్నకుమార్, పంచాయతీరాజ్ ఇఇ నవీన్, సర్వశిక్షాభియాన్ పిఓ వెంకటరమణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో పట్టుబడిన గంజాయి

### ఇద్దరు అరెస్ట్ .. 22 కేజీలు సీజ్




చంద్రగిరి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

ఇప్పటి వరకు గంజాయి లేదని బుకాయిస్తున్న వారికి చంద్రగిరి పోలీసులు పెద్దఎత్తున గంజాయిని స్వాధీనం చేసకుని, గంజాయి అక్రమార్కులను అరెస్ట్ చేసి గట్టి సమాధానమే ఇచ్చారు. గంజాయిని ఉక్కుపాదంతో తొక్కేయాలనే ఉక్కుసంకల్పం తీసుకున్న తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు తనదైన శైలిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టారు. ఈ నేపథ్యంలో అడిషినల్ ఎస్పీ రవిమనోహరాచారి పర్యవేక్షణలో, డిఎస్పీ బేతంపూడి ప్రసాద్ నేతృత్వంలో సిఐ సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐలు రవిప్రకాష్‌రెడ్డి, మురళీమోహన్, ప్రవళ్ళిక, అరుణాచలం చంద్రగిరి సబ్ డివిజన్ పరిధిలో గంజాయి నిర్మూలనకు చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఇందులో భాగంగా సిఐ సురేష్‌కుమార్ పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ చంద్రగిరి బీడి కాలనీకి చెందిన షేక్ లాలు (28), పిచ్చినాయుడుపల్లికి చెందిన వెంకటాపురం శశికుమార్ (28) తొండవాడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా పోలీసులను చూసి పారిపోతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో నిందితుల వద్ద గల బ్యాగుల నుండి 22 కేజీలు గంజాయిని సీజ్ చేయడం జరిగిందన్నారు.

దీంతో తహశీల్దార్ శివరామసుబ్బయ్య సమక్షంలో నిందుతులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితులు వైజాగ్ నుండి గంజాయిని తీసుకువచ్చి చంద్రగిరి, తిరుపతిలో విక్రయిస్తున్నట్లు తెలిపారు. నిందితులను పూర్తి స్థాయిలో విచారణ చేసి గంజాయిని ఎవరెవరికి విక్రయిస్తున్నారో తెలుసుకుని త్వరలోనే (గమ్మత్తుదారుల భరతం పడామని) అరెస్ట్ చేస్తామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను నిత్యం గమనించుకోవాలన్నారు. మత్తుకు బానిసలైతే జీవితం కటకటాలపాలు కాగలదని హెచ్చరించారు. పెద్దఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో ఎస్పీ, అడిషినల్ ఎస్పీ తమతో పాటు సిబ్బంది ఎం.నాగరాజు, శ్రీనివాసులు, చలపతి, రాజశేఖర్, మణి, మునిప్రసాద్, మహేష్‌లను అభినందిస్తూ క్యాష్ రివార్డు ఇచ్చినట్లు తెలిపారు.

# సత్వరం క్షమాపణ చెప్పు

### మాజీ మంత్రి అంబటికి

### జిల్లా 'దేశం' అధ్యక్షులు షణ్ముగరెడ్డి వార్నింగ్



చిత్తూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

సిఎం నారా చంద్రబాబునాయుడుపై అనుచిత వాఖ్యలు చేసిన మాజీ మంత్రి, సీనియర్ వైకాపా నాయకుడు అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకుని సత్వరం క్షమాపణలు చెప్పాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షణ్ముగరెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయనవిలేకరులతో మాట్లాడుతూ మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కల్తీ నెయ్యి వ్యవహారం ప్రజల దృష్టిలో పడకుండా వుండటానికి నీచ బుద్ధి వున్న మాజీ మంత్రి అంబటి రాంబాబు చేత ఇలాంటి పనులు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న పెట్టుబడులను చూసి ఓర్వలేక వైకాపా నాయకులు మాటలతో దాడి చేస్తున్నారన్నారు. తమ పార్టీకి దైవ సమానమైన సిఎం చంద్రబాబునాయుడును మాజీ మంత్రి అంబటి చేసిన వాఖ్యలు దారుణంగా వున్నాయని, ఇలాంటి వాఖ్యలు తమ పార్టీ నేతలు సైతం చేయగలరన్నారు. రాష్ట్రంను కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తుందని, వైకాపా ఎమ్మెల్యేలకు నోరు వుంటే అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రతి అంశంపై చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్ చౌదరి, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాసింహులు, రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకోవడమే వైకాపా అజెండా

### గత తెదేపా, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనే రాయలసీమకు నీరు - ఎమ్మెల్యే గురజాల



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్

**- రాయలసీమకు జగన్ చేసింది శూన్యం**

**- గత తెదేపా, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనే రాయలసీమకు నీరు**

చిత్తూరురూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

రాష్ట్రంలో వైకాపా నాయకులు వరుసగా అరాచకాలు, అలజడులు చేయడం చూస్తుంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అడ్డుకోవడమే అజండాగా పెట్టుకున్నారనీ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల విషయంపై మంగళవారం బివిరెడ్డి కాలనీలోని స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రెండు తెలుగురాష్ట్రాలకు రెండుసార్లు వ పనిచేసి, 48ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును నోటికొచ్చినట్లు మాట్లాడడం వైకాపా నాయకులు అంబటి రాంబాబు సంస్కారానికి నిదర్శమన్నారు. అంబటిరాంబాబు, జోగి రమేష్ పనకిమాలిన చర్యలతో రాష్ట్రంలో అలజడులు సృష్టించి పెట్టుబడు దారులను, పారిశ్రామికవేత్తలను భయపెట్టి రాష్ట్రం నుంచి వెళ్లగొట్టడం లక్ష్యంగా మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆలోచనలు వున్నట్లు తెలుస్తోందన్నారు. చంద్రబాబునాయుడు సారథ్యంలో ఏపి అభివృద్ధి పథంలో నడుస్తోందని, జాతీయ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన చంద్రబాబు నాయుడును చులకనగా మాట్లాడడం తెదేపాశ్రేణులు, సానుభూతిపరులు, ప్రజలు తట్టుకోలేకపోతున్నారనీ రానున్నరోజుల్లో వైకాపా నాయకులకు గట్టిగా బుద్ధి చెప్తారన్నారు. గతంలో వైయస్ జగన్‌రెడ్డి భార్య వైయస్ భారతిరెడ్డిపై సోషియల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని, తెలుగుదేశం పార్టీ ఎంతో క్రమశిక్షణతో పనిచేస్తోందన్నారు. రాజకీయ విమర్శలు రాజకీయంగానే వుండాలనీ, వ్యక్తిగతంగా, కుటుంబపరంగా వుండరాదనీ, ఈ విషయంను జగన్‌రెడ్డి తన పార్టీ నాయకులకు అవగాహన కల్పించాలన్నారు.

### ప్రజా వ్యతిరేక విధానాల, దోపిడిపై పోరాడుతాం : బోడె రామచంద్రయాదవ్




తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై, దోపిడీపై తమ పోరాటం రాజీలేకుండా కొనసాగుతుందని భారతచైతన్య యువజన (బిసివై) పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన "మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మీడియా ప్రతినిధులు అడిగిన పలు కీలక ప్రశ్నలకు సమాధానమిచ్చారు. 2023 జూలై 23న స్థాపించిన బిసివై పార్టీ, ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగడమే లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. బిసివై పార్టీ ఏ పార్టీకి తోక పార్టీగా ఉండదని, తన ప్రాణం ఉన్నంతవరకు ఏ పార్టీలో విలీనం కాదని రామచంద్ర యాదవ్ తేల్చిచెప్పారు.




## ఎలక్ట్రిక్ సైకిల్.. పర్యావరణానికి మిత్రుడు

పాలసముద్రం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



పెరుగుతున్న ఇంధన ధరలు, వాయు కాలుష్యం, ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రిక్ సైకిల్ ను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో మంగళవారం ఎలక్ట్రిక్ సైకిలను పంపిణీ చేశారు. ఎలక్ట్రిక్ సైకిల్ సామాన్య ప్రజలకు ఓ ఉత్తమ ప్రత్యామ్నాయంగా మారుతోంది. తక్కువ ఖర్చుతో, పర్యావరణాన్ని కాపాడుతూ ప్రయాణానికి ఇది అనేక ప్రయోజనాలు అందిస్తోంది.ఎలక్ట్రిక్ సైకిల్‌లో పెట్రోల్ అవసరం లేకుండా రీచార్జ్ చేయగల బ్యాటరీతో ప్రయాణం చేయవచ్చు. దీని వలన ఇంధన ఖర్చు పూర్తిగా తగ్గిపోవడమే కాకుండా, వాయు కాలుష్యం కూడా నియంత్రణలో ఉంటుంది. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, చిన్న వ్యాపారులు రోజువారీ ప్రయాణాలకు దీనిని విస్తృతంగా వినియోగిస్తున్నారు.ఈ సైకిళ్ల వాడకం వల్ల ఆరోగ్య పరంగానూ లాభాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అవసరమైతే పెడలింగ్ చేయవచ్చు, అవసరమైన చోట మోటార్ సహాయం లభిస్తుంది. దీని వలన శారీరక వ్యాయామం జరుగుతూ అలసట తగ్గుతుంది. వృద్ధులు, మహిళలు కూడా సులభంగా వినియోగించగలిగేలా ఇవి రూపొందించబడ్డాయి.శబ్దం లేకుండా నడిచే ఎలక్ట్రిక్ సైకిల్ పట్టణాల్లో శబ్ద కాలుష్యాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు

## నగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు



– ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్

చిత్తూరురూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: నగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో భాగంగా చిత్తూరు పిసిఆర్ కూడలి నందు ఏర్పాటుచేసిన పబ్లిక్ టాయిలెట్స్ ను మంగళవారం ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ ప్రారంభించారు. నగరాన్ని సుందరంగా ఉంచడంలో భాగంగా అవసరమైన ప్రాంతాల్లో పబ్లిక్ టాయిలెట్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని, నగర ప్రజలు, ప్రయాణీకులు ఎక్కడపడితే అక్కడ మూత్ర విసర్జన చేయకుండా పబ్లిక్ టాయిలెట్స్‌ను వినియోగించుకొని నగరాన్ని శుభ్రంగా వుంచేందుకు తోడ్పాటునందించాలని ఎమ్మెల్యే కోరారు. కమీషనరు నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ నగరంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం పే అండ్ యూస్ పబ్లిక్ టాయిలెట్లను ఏర్పాటుచేస్తున్నామని మహిళలు, పురుషులు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మరుగుదొడ్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, చుడా చైర్‌పర్సన్ కఠారిహేమలత, డిప్యూటీమేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, ఎంహెచ్‌వో డా.లోకేష్, ఎంఈ వెంకటరామిరెడ్డి, సిఎంఎం గోపి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## హెల్మెట్లు ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి : ఎస్.ఐ

ఓబులవారిపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

నేటి సమాజంలో రోజురోజుకు. జాతీయ రహదారులలో ప్రమాదాలు బారిన పడి యువత మృత్యువాత పడటంతో తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మరియు రేణిగుంట డిఎస్పి శ్రీనివాసులు ఆదేశాల మేరకు వాహనదారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ నాయుడు తెలిపారు మంగళవారం మండల కేంద్రమైన ఓబులవారిపల్లి లో ద్విచక్ర వాహనాల యజమానులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు హెల్మెట్లు ధరించండి. ప్రాణాలు కాపాడుకోవాలని హెల్మెట్ వల్ల వజ్ర కవచం లాగా మీ తలకు ఎలాంటి అపాయం జరగకుండా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ప్రాణాలను కాపాడుకోవచ్చునని ఆయన సూచించారు వాహనదారులు హెల్మెట్లు లేరు ఫైండ్ వేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ పాటించి వాహనాలు డ్రైవింగ్ చేయాలని ఆయన సూచించారు..

వైకోట చెరువులో జోదం ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్న.. ఎస్సై

ఓబులవారిపల్లి మండలం వైకోట గ్రామంలో చెరువులు ఐదుగురు వ్యక్తులు జూదం పేకాట ఆడుతుండగా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పేకాట రాయుళ్లపై మెరుపు దాడులు చేసి అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న 5200 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్కు పంపుతున్నట్లు ఎస్సై తెలిపారు ఈయన వెంట పోలి సిబ్బంది స్థానిక కానిస్టేబుళ్లు ఉన్నారు .

## జనసేన నాయకులకు శివరాత్రి ఆహ్వానాలు



***శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 10 నుంచి ప్రారంభం కానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానాలను రాష్ట్ర స్థాయి జనసేన నాయకులకు ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్ ధర్మకర్తల మండలి సభ్యులు మంగళవారం ఆహ్వానించారు.ఈ నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్‌ను ఆహ్వానించారు. శ్రీకాళహస్తితో ఆది నుంచి సత్సంబంధాలు కల్గి ఉన్న నాదేండ్ల మనోహర్ తప్పక వస్తానని భరోసా ఇచ్చినట్లు సమాచారం. కాగా జనసేన ఎంఎల్ఏలు రామాంజనేయులు,మండలి బుద్ద ప్రసాద్,పంతం నానాజి, ఆరణి శ్రీనివాసులు,ధర్మరాజు, ఎంఎల్ఏసి నాగబాబు, పిడుగు హరి ప్రసాద్‌లను కలసి మహాశివరాత్రి ఆహ్వాన పత్రికలను అందించారు. ఒక సారి తప్పక హాజరు కావాలని కోరారు. ఆహ్వాన పత్రికలు అందుకున్న వారు సానూకూలంగా స్పందించారు.

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సహకరించండి

***శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 10 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సహకరించాలని మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకు మంగళవారం ఆలయం తరఫున ఆహ్వాన పత్రికలను అందించారు. ఆలయానికి సంబంధించిన ప్రముఖులను వ్యక్తిగతంగా ఆహ్వానాలు పలకాలన్న నిర్ణయం అందరి మన్ననలను అందుకుంటుంది.ఈ నేపథ్యంలో ఓ వైపు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్ సభ్యులు ఎవరికి వారు విధులను విభజించుకొని పరుగులు తీస్తున్నారు. గత ఏడాది శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఒక్కరే ఆహ్వానాలను అందించారు. ఈ ఏడాది ధర్మకర్తల మండలి ఉండటంతో వారు కూడా పరుగులు తీస్తున్నారు.ఈ మరో వైపు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ ఆహ్వానాలను అధికారులతో వెళ్లి అందిస్తున్నారు.మంగళవారం మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు శ్రీనివాసులును ఆహ్వానించిన వారిలో ఎఇఓ మోహన్, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, యోగి, వేదపండితులు బాలు,శర్మ తదితరులు పాల్గొన్నారు.

## జీ రాంజీ వద్దు ఉపాధి హామీ ముద్దు



**ఏర్పేడు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కార్మికులు, పేద రైతుల ఆకలి చావులు, వలసలు తగ్గించడానికి బాసటగా ఉన్న ఉపాధి హామీ పథకం పేరు మార్చి,125 రోజుల పని దినాలంటూ వ్యవసాయ కార్మికులను కేంద్ర ప్రభుత్వం మభ్యపెడుతున్నదని దీనికి తోడుగా రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలకు కూడా వత్తాసు రావడం హేయమైన చర్యని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రంగయ్య, నాయకులు హేమాద్రి మండిపడ్డారు.ఈ నేపథ్యంలో సిపిఎం నాయకులు మంగళవారం ఏర్పేడు మండలంలోని ముసలిపేడు, కందాడు పంచాయతీలలోని ఉపాధి కూలీలతో సమావేశమయ్యారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు మేలు చేకూర్చేందుకు ఏ విధంగా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ పేదలకు మొండిచెయ్యి చూపిస్తున్నదోనని పని ప్రదేశం వద్ద ఉపాధి కూలీలకు అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం స్థానిక సచివాలయాల్లో అధికారులకు కరపత్రాలను అందజేసి ఉపాధి కూలీలకు 200 రోజుల పని దినాలు, కనీస వేతనం రూ.600 ఉండి యధావిధంగా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్‌కు 149 మంది గైర్హాజరు.

తిరుపతి విద్య ఫిబ్రవరి 3 ప్రభాత వార్త

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ మూడవ రోజు పరీక్షకు 149 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆర్ ఐఓ రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 90 పరీక్షా కేంద్రాలలో జరిగిన ప్రాక్టికల్స్ కు 4589 మంది గాను 4506 మంది విద్యార్థులు, మధ్యాహ్నం 90 కేంద్రాలలో జరిగిన పరీక్షకు 4135 మందికి గాను 4069 మంది హాజరయ్యారని తెలియజేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఆ ప్రకటనలో తెలిపారు.

## డిగ్రీ పరీక్షా కేంద్రం మార్పు.

తిరుపతి విద్య ఫిబ్రవరి 3 ప్రభాత వార్త

ఎస్వీయూ పరిధిలో గురువారం నుంచి ప్రారంభం కానున్న యూజీ ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి స్వల్ప మార్పు చేసినట్లు పరీక్షా నియంత్రణాధికారి డాక్టర్ రాజామాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీపీఎస్సీ పరీక్షల నేపథ్యంలో పద్మావతి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసి పరీక్షా కేంద్రాలను స్థానిక ఎమరాల్డ్స్, గాయత్రి డిగ్రీ కళాశాలలకు మార్చడం జరిగిందని తెలియజేశారు. ఎస్వీడబ్ల్యూ కళాశాలలో సెంటర్లు కేటాయించినవిద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## కిడ్నాప్ ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించాలి

**కేవీబీ పురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** తిరుపతిలోని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులపై దౌర్జన్యం చేసి కిడ్నాప్‌కు పాల్పడిన మోహన్‌బాబు యూనివర్సిటీ గుండాలపై తక్షణం చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దాసరి జనార్ధన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోహన్‌బాబు యూనివర్సిటీలో అధిక ఫీజులకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు చేస్తున్న ఆందోళనలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళనకు వెళుతున్న సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్, వినోద్‌లను మోహన్‌బాబు యూనివర్సిటీకి సంబంధించి గుండాలతో, రౌడీలతో దౌర్జన్యంగా దాడులు చేయించి కిడ్నాప్ చేశారని జనార్ధన్ తెలిపారు. మోహన్‌బాబుపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని, కిడ్నాప్ అయిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## రైతుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వం లక్ష్యం - కంచర్ల శ్రీకాంత్



**గుడుపల్లె, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** రైతుల అభ్యున్నతే సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం లక్ష్యమని ప్రభుత్వవిప్‌డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బెగ్గిల పల్లిలో రైతులకు రాయితీతో కూడిన యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా యూరియా కొరత లేకుండా రైతులకు అవసరమైన యూరియాను ప్రభుత్వం సరఫరా చేస్తోందన్నారు. రైతుసేవా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన యూరియా, ఎరువులుఅందించడంతో పాటు ప్రస్తుతం రైతులకు రాయితీతో టార్పాలిన్లను సైతం అందిస్తు న్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, పట్టుశాఖల పరిధిలో ప్రభుత్వం కల్పించే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు,ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, కన్వీనర్ ఆర్.చంద్రశేఖర్, టిడిపి మండల అధ్యక్షుడు సుబ్రమణ్యం, పట్టుబోర్డు సభ్యుడు హేమాంబరగౌడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ బేటప్ప నాయుడు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## బెగ్గిలపల్లిలో తెదేపా పతాకావిష్కరణ

గుడుపల్లె, ఫిబ్రవరి 3ప్రభాతవార్త



మండలంలోని బెగ్గిలపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ప్రభుత్వవిప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు,ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, కన్వీనర్ ఆర్.చంద్రశేఖర్,టిడిపి మండల అధ్యక్షుడు సుబ్రమణ్యం, పట్టుబోర్డు సభ్యుడు హేమాంబరగౌడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ బేటప్పనాయుడు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## పగలే వెన్నెల .. వెలుగుతూ కన్పించిన వీధి దీపాలు

గుడుపల్లె, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగం తగ్గించేందుకు సోలరైజేషన్‌కు చర్యలు తీసుకుంటోంది. అందుకు అనుగుణంగా పంచాయతీలకు సోలార్ లైట్లను సైతం సరఫరా చేసింది. అయితే మంగళవారం పెద్దబదనవాడ పంచాయతీ పరిధిలో మిట్ట మధ్యాహ్నం అయినావీధి దీపాలు వెలుగుతూనే కన్పించాయి. అధికారులు స్పందించి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న తపాలా శాఖ ఉద్యోగి

పూతలపట్టు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



పూతలపట్టు మండలం వేణుతున్నపల్లి పోస్ట్ నందు పోస్ట్ మాస్టర్‌గా పనిచేస్తున్న గ్రామీణ ప్రాంతాల్లో ఇర్థిక తపాలా శాఖ పైనే వ్యవసాయ రైతులు, గ్రామీణ ప్రాంత ప్రజలు ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం ప్రజలకు తపాలా శాఖ ద్వారా మరెన్నో పథకాలను ముందుకు తీసుకువచ్చిన దీనికి భిన్నంగా గొడుగు చింత పంచాయతీ నందు పోస్ట్ మాస్టర్ నిర్లక్ష్యం కళ్ళకు కనబడునట్లు తెలుస్తుంది. పోస్టల్ ద్వారా ఆధార్ కార్డు మరియు పాన్ కార్డ్, ఇతర ఉద్యోగాలకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం ఉపాధి కూలీల ఖాతాల్లో జమ కావలసినటువంటి నగదు ఇలాంటి వాటి సర్వీస్‌లను గ్రామీణ ప్రాంత ప్రజలకు చేయకపోగా వారిపై దురుసుగా ప్రవర్తించడం నగదు లావాదేవీలను తపాల శాఖ ద్వారా నిర్వహించాలన్న పి. కొత్తకోట, పాకాలకు వెళ్ళవలసి వస్తుందని పోస్ట్మాస్టర్ వైఖరి తమను కలవరపెడుతుందని గొడుగు చింత గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

## దర్గాగా చెరువు ఆక్రమణ..వరి పంట సాగు.

– ఆక్రమణ తొలగించాలని తహసీల్దార్‌కు గ్రామస్థులు వేడుకోలు

యర్రావారిపాలెం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



దర్గాగా చెరువు ఆక్రమించి వరి పంటను సాగు చేసిన సంఘట నయర్రావారి పాలెం మండలం, చింతకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని పసుపులేటివారి పల్లిలో చోటు చేసుకుంది. దీంతో గ్రామస్థులు మండల తహసీల్దార్ వాసుదేవ కుమార్‌కు అర్జీ ఇచ్చి ఆక్రమణ తొలగించాలని వేడుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. పసుపులేటివారి పల్లి గ్రామానికి సమీపంలో ఉన్న అయ్యగారి చెరువు కింద సుమారు 15 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, ఆ చెరువు నుంచి వచ్చే నీటిపై ఆధారపడి గ్రామానికి చెందిన పలువురు రైతులు ఏళ్ల తరబడి వరి పంటను సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నామని గ్రామస్థులు తెలిపారు. అయితే అదే గ్రామానికి చెందిన రామకృష్ణ, అతని కుమారుడు పి. వెంకటేష్ దౌర్జన్యంగా చెరువు కింద ఉన్న భూమిలో 2 ఎకరాలు ఆక్రమించి వరి పంట సాగు చేస్తున్నారని తెలిపారు. అయితే ప్రభుత్వ చెరువు భూమిని ఎలా ఆక్రమిస్తారని ప్రశ్నించగా, తమకు పట్టా ఇచ్చారని చెప్పి గ్రామస్థులను బెదిరిస్తున్నారని వారు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఆక్రమణల కారణంగా చెరువుపై ఆధారపడి పంటలు సాగు చేసుకునే రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు ఆక్రమణకు గురైతే సాగునీరు అందక తమ వరి పంటలు నష్టపోయే ప్రమాదం ఉందని, తద్వారా తమ కుటుంబాల జీవనాధారం దెబ్బతింటుందని గ్రామస్థులు విన్నవించారు. అయ్యగారి చెరువు కింద ఉన్న ప్రభుత్వ భూమిపై జరిగిన అక్రమ ఆక్రమణలను తక్షణమే తొలగించి, చెరువును రక్షించాలని, రైతులకు న్యాయం చేయాలని గ్రామస్థులు తహసీల్దార్‌ను కోరారు. దీంతో స్పందించిన తహసీల్దార్ వీఆర్వో మస్తాన్‌కు విచారణకు ఆదేశించారు.

## ఎమ్మెల్యే ఇ-సైకిల్ పంపిణీ

బంగారుపాళ్యం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:



స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో మంగళవారం డ్వాక్రా మహిళలకు పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ ఇ-సైకిళ్ళను పంపిణీ చేశారు. డ్వాక్రా మహిళా సంఘాల మహిళా సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీతో ఇ-సైకిళ్ళ పంపిణీ చేపట్టిందన్నారు. ఈ పథకం కింద మండలంలో 108 మందికి ఇ-సైకిల్ పంపిణీ చేయాల్సి వుండగా మొదటి విడత 51 సైకిళ్ళు అధికారులకు మహిళలకు అందజేశారు. ప్రభుత్వం రాయితీలో ఒక్కొక్క సైకిల్ రూ.24 వేలు మహిళలు చెల్లిస్తే ప్రభుత్వం వారికి ఇ-సైకిళ్ళు అందిస్తుందని వివరించారు. ఎమ్మెల్యే పంపిణీ చేసిన సైకిళ్ళతో కొంత మేరకు తొక్కారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం గౌరవ అధ్యక్షుడు ఎన్‌పి జయప్రకాష్, అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌పి ధరణి, జనార్ధన్‌గౌడ్, సింగిల్‌విండో ఛైర్మన్ హేమచంద్ర నాయుడు, నాయకులు కలమనాథరెడ్డి, రమేష్, రాధాకృష్ణ, లోకనాథంనాయుడు, హరిప్రసాద్, శివ, చంద్రశేఖర్‌నాయుడు, మాధవనాయుడు, నాసిర్‌ఖాన్, రవి, గిరిబాబు, ఇన్స్‌పెక్టర్ కత్తి శ్రీనివాసులు, తహసిల్దారు షబ్బీర్‌భాషా తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక మార్కెట్ యార్డు నందు టిడిపి కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశమై ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుపై చర్చించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే చర్చించారు.

## బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు : ఎస్సై

పాలసముద్రం: ఫిబ్రవరి 3 ప్రభాతవార్త




చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై రాజశేఖర్ మండలంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే ప్రదేశాలను గుర్తించే పనిలో భాగంగా బలిజ కండిగ సమీపంలోని ముళ్ళ పొదలలో ఉన్న పాత బిఎస్ఎన్ఎల్ ఎక్స్చేంజ్ ఆఫీసును గుర్తించి అక్కడ ఉన్న ముళ్ల పొదలను జెసిబి సహాయంతో తొలగించి ఆ భవనానికి తలుపును అమర్చారు. ఇకపైన ఇక్కడ ఎవరైనా మద్యం కానీ ఇతరత్రా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ధైర్య స్పర్శ అనే బోర్డును ఏర్పాటు చేశారు. దీనిని గమనించిన అటుగా వెళుతున్న ప్రజలు మరియు విద్యార్థులు ప్రశంస వర్షాలు కురిపించారు.

## యువజన పార్టీ యూత్ ఇన్‌ఛార్జీగా ఓం ప్రకాష్‌యాదవ్

చిత్తూరురూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:



పూతలపట్టు నియోజకవర్గ భారత చైతన్య యువజన పార్టీ యూత్ ఇన్‌ఛార్జీగా ఓం ప్రకాష్‌యాదవ్‌ను నియమిస్తూ పార్టీ వ్యవస్థాపకులు బోడె రామచంద్రయాదవ్ నియామక పత్రంను అందజేసారు. నియోజకర్గంలో యువతను ఏకం చేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. తనపై నమ్మకం వుంచి పదవిని అప్పగించిన పార్టీ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలుపుతూ నియోజకవర్గ యువతతో కలసి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఓం ప్రకాష్‌యాదవ్ తెలిపారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## మోడల్ మార్కెట్ యార్డుకు తొలి అడుగు

ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



పలమనేరు సమీపంలోని క్యాటిల్ ఫామ్ వద్ద ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ యార్డుకు తొలి అడుగు పడినట్లే నని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అన్నారు. మంగళవారం క్యాటిల్‌ఫామ్ వద్ద మోడల్ మార్కెట్ యార్డుకు కేటాయించిన స్థలాన్ని అధికారులతో వెళ్ళి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రం చెన్నైలోకి కోయంబేడు మార్కెట్ యార్డు వలె త్వరలో పలమనేరు సమీపంలోని క్యాటిల్‌ఫామ్ వద్ద 33 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కమిటీ ఏర్పాటు కాబోతోందని తెలిపారు. ఇది ఈ ప్రాంత రైతుల అదృష్టమని. దీని వల్ల రైతులు పండించే టమోటాలు ఇతర పంటలు విదేశాలకు కూడా ఎగుమతి చేసే అవకాశం ఉంటుందన్నారు. దీనివల్ల రైతులకు గిట్టుబాటు ధరలతో మహర్దశ ప్రాప్తించినట్లే నని వివరించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీకి వెళ్ళి వ్యాపారులను కలిశారు. మార్కెట్ కమిటీ నలువైపులా వెళ్ళి పరిశీలించారు. చింతపండు వ్యాపారుల గోడౌన్‌లు పరిశీలించి వసతులు అడిగి తెలుసుకున్నారు. ఇంకా గోడౌన్‌లకు స్థలం కావాల్సి వుంటే కేటాయిస్తామని వివరించారు. అలాగే టామోటా వ్యాపారులను కలిసి ధరలు లాభ నష్టాలు గురించి విచారించారు. టమోటాల్లో కూడా గ్రేడ్ 1, గ్రేడ్ 2 రకాలతో ధరల్లో వ్యత్యాస ముందని వ్యాపారులు విన్నవించారు.

## పట్టణంలో కుక్కల బెడద

పుంగనూరు రూరల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



పట్టణంలోని వీధులలో కుక్కల బెడద కుక్కల దాడులు ఎక్కువయ్యాయి. ప్రత్యేకించి హై స్కూల్ వీధి తాటిమాకులపాలెం కట్టకింద పాలెం వీధులలో కుక్కల బెడద ఎక్కువైందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మంగళవారం మాట్లాడుతూ ముఖ్యంగా రోజూ పాఠశాలకు వెళ్లే చిన్నారులు కుక్కల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళల్లో కుక్కలు గుంపులుగా తిరుగుతూ పిల్లలను భయపెడుతున్నాయని చెప్పారు. దీంతో తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. గతంలో కొన్ని చోట్ల కుక్కల దాడులు జరిగినట్టు వారు పేర్కొన్నారు. ఈ పరిస్థితి కొనసాగితే పిల్లలు పెద్దలు కుక్కల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే వీధి కుక్కల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## స్కూటర్ బోల్తా : ఇద్దరికి గాయాలు

చౌడేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



స్కూటర్ బోల్తా పడి ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాలపాలైన సంఘటన మంగళవారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మండలంలోని ఆమినిగుంట పంచాయతీ బూరగపల్లికి చెందిన దేవరాజు(49), నవీన్(25)లు మామిడి తోటకు మందులు పిచకారి చేసే పనికి వెళ్ళి పుంగనూరు మార్గంలోని చౌడేపల్లి వైపు టూవీలర్‌పై వస్తున్నారు. మార్గ మధ్యలోని చిన్నయల్లకుంట్ల చిగరమాను వద్ద టూవీలర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ వీరిని చుట్టుపక్కల వారు 108సేవల ద్వారా స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ సొబగులు

-స్థలపరిశీలనలో అధికారులు

చౌడేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ వెలుగులు రానున్నాయి. ఈ మేరకు రెవిన్యూ, ట్రాన్స్‌కో అధికారులు సంయుక్తంగా స్థలాన్ని పరిశీలించారు. మండలంలోని పెద్దకొండమర్రికి సమీపంలోని మనుకూరమ్మ గుట్టలో 17ఎకరాలు, గడ్డంవారిపల్లి గ్రామం వద్దగల గుట్టలో 13ఎకరాల స్థలాన్ని పరిశీలించినట్లు తహశీల్దార్ భూపతిపార్వతి తెలిపారు. ప్రధానమంత్రి కుసుమ్ ద్వారా ప్రతి మండలంలోనూ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు పుంగనూరు ట్రాన్స్‌కో ఇఇ శ్రీనివాసమూర్తి అన్నారు. ఎఇఇ శవిధర్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకే రాత్రిలో 20బోర్ల కేబుల్ వైర్లు చోరీ

-లబోదిబోమంటున్న రైతులు

చౌడేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మండలంలోని దిగువపల్లి పంచాయతీలో ఒకే రాత్రి 20బోర్లకు చెందిన కేబుల్ వైర్లు చోరీ జరిగింది. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. మేకలవారిపల్లిలోని 20మంది రైతులకు గ్రామాని చుట్టుపక్కల వ్యవసాయ బోర్లున్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు బోర్ల నుంచి దాదాపు రూ. లక్ష విలువ చేయు 500మీటర్ల కేబుల్ వైర్లను దొంగలించుకొని వెళ్ళారని రైతులు వాపోయారు. వ్యవసాయం జూదంలా మారిని ప్రస్తుత సమయంలో కేబుల్ వైర్ల చోరీ మరింత కృంగదీస్తోందని వారన్నారు.

## హంద్రీ-నీవా కాలువల్ని పరిశీలించిన నేతలు

కుప్పం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



గుడుపల్లె మండలంలోని హంద్రీ-నీవా కాలువలను, కృష్ణాజలాలను ప్రభుత్వవిప్, కడపిఎసి ఛైర్మన్‌డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్‌డా॥ బిఆర్ సురేష్‌బాబు, ఎఎంసి ఛైర్మన్ జిఎంరాజు పరిశీలించారు. పాపానూరు వద్ద కాలువను పరిశీలించిన అనంతరం ప్రభుత్వవిప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కుప్పం ప్రాంత రైతులు, ప్రజల కష్టాలు తీర్చిన సిఎం చంద్రబాబునాయుడుకు కుప్పం ప్రజలు రుణపడి ఉన్నామన్నారు. కృష్ణాజలాలపై అవాకులు చెవాకులు పేలే వైకాపా నేతలు కాలువల వద్దకు వచ్చి నీళ్లను చూడాలని అలా వస్తే వారిని కృష్ణాజలాలతో ముంచెత్తుతామని సవాల్ విసిరారు. కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు సుబ్బు, మాజీఎంపిపి డా॥ వెంకటేష్, కార్పొరేషన్‌డైరెక్టర్ హేమా ంబరగౌడు, రెస్కోడైరెక్టర్ అమీర్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## రైతుల భూములకు పక్కాగా పాస్ పుస్తకాలు

– టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్

కుప్పం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో రైతుల భూ ములకు సంబంధించి పక్కా భూ వివరాలతో పాస్ పుస్తకాలను అందించడం జరుగుతోందని టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ పేర్కొన్నారు. మం గళవారం మండలంలోని చిన్నబొగ్గుపల్లి గ్రామంలో తహశీల్దార్ చిట్టిబాబు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించి రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. తహశీల్దార్ చిట్టిబాబు మాట్లాడుతూ ప్రభుత్వంఆదేశాలతో గ్రామాల్లో రీసర్వే పకడ్బందీగా చేపట్టి రైతులకు పాసు పుస్తకాలు అంది ంచడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పిసి సాంబశివం, కార్పొరేషన్ డైరెక్టర్ చొక్కనత్తం మణి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజ్, నేతలు వల్లెప్ప, శివకుమార్, గోవిందరాజులు, మునిరత్నం, ధర్మలింగం, షణ్ముగం, విఆర్వో మహేష్ పాల్గొన్నారు.

## కుప్పంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్

– రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్

కుప్పం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ (రెస్కో), విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (తిరుపతి)వారి అధ్వర్యంలో ఈనెల 5వతేది కుప్పం రెస్కో ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకవిద్యుత్ అదాలత్ జరుగుతుందని రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంకు సిజిఎఫ్‌ఎఫ్ ఛైర్‌పర్సన్, విశ్రాంత జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి, ఆర్థిక సభ్యులుమధుకుమార్, సాంకేతిక సభ్యులు శ్రీనివాస్‌బాబు, స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మిహాజరవుతారన్నారు. కుప్పం రెస్కో పరిధిలోని వినియోగదారులు ఏదేని సమస్యలు ఉంటే అదాలత్‌దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఆయన కోరారు.

## రైతు చెంతకు ఈ-పంట నమోదు

- ఎపిఎఐఎంఎస్ 2.0 యాప్ ప్రారంభం



**తిరుపతిరూరల్, ఫిబ్రవరి03 ప్రభాతవార్త:** రైతులే స్వయంగా పంట నమోదు చేసుకునేలా ఎపిఎఐఎం ఎస్ 2.0 (ఈ-పంట) యాప్ అందుబాటులోకి వచ్చిందని మండల వ్యవసాధికారి ఏవి సుబ్బారావు తెలిపారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మంగళ వారం తిరుపతిరూరల్ మండలం పైడిపల్లిలో ఈ-పంట నమోదుపై అవగాహన కల్పించారు. గతంలో వ్యవసాయశాఖ సిబ్బంది ద్వారా పంట నమోదు ప్రక్రియ జరిగేదని, ప్రస్తుతం రైతులే నేరుగా చేసుకోవచ్చునని తెలిపారు. రైతుల ఆధార్ నెంబర్, మొబైల్ ఓటిపి ద్వారా యాప్‌లో నమోదు చేసుకుని ఎంపిఐఎన్ సెట్ చేసి లాగిన్ అయి తమపొలాల వివరిలు, పంట పేరు, రకం విత్తిన తేదీ, సాగు విధానం, నీటి వసతి తదితర వివరిలు నమోదు చేయవచ్చునని తెలిపారు. 20 మీటర్ల పరిధిలో పంట ఫోటో తీయడం తప్పనిసరి. జియో కో-ఆర్డినేట్స్ వర్తిస్తాయని తెలిపారు. ఇప్పటికే పంట నమోదు జరిగి ఉంటే తప్పులుంటే కరెక్షన్ కోసం ఫిర్యాదు చేసే అవకాశం కల్పించారు. నమోదు చేసిన వివరాలు రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా వెరిఫై చేసి, అప్రూవ్ చేయబడతాయని తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులకు వ్యవసాయ నోటిఫికేషన్స్, చీడపీడల హెచ్చరికలు, మార్కెట్ ధరలు, వాతావరణ సమాచారం, పథకాల వివరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రబీ సీజన్ పంటల నమోదుకు చివరి తేదీ ఈనెల 20వ తేదీ అని తెలిపారు. భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ ఐడి కోసం రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలన్నారు. పంట నమోదు చేసిన రైతులకే ప్రభుత్వ వ్యవసాయ పథకాల లబ్ది లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## దీర్ఘకాలిక సెలవుపై తిరుపతిరూరల్ మండలాధ్యక్షుడు బాబురెడ్డి

**తిరుపతిరూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** తిరుపతిరూరల్ మండల రాజకీయ పరిపాలనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. తిరుపతిరూరల్ మండలాధ్యక్షుడు మూలం చంద్రమోహన్‌రెడ్డి అలియాస్ బాబురెడ్డి దీర్ఘకాలిక సెలవు కోరుతూ జడ్పి సిఇఒకు, తిరుపతిరూరల్ ఎండిఓకు లేఖ వ్రాసినట్లు విశ్వసనీయ సమాచారం. వ్యక్తిగత కారణాల దృష్ట్యా గత నెల జనవరి 17వ తేదీ నుంచి జూలై 17వ తేదీ వరకు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లనున్నట్లు ఆయన లేఖలో పేర్కొన్నట్లు సమాచారం. ఇదే తరహాలో తిరుపతిరూరల్ ఉప మండలాధ్యక్షుడు యశోధ కూడా దీర్ఘకాలిక సెలవు కోరినట్లు తెలుస్తోంది. జనవరి 23న జరగాల్సి తిరుపతిరూరల్ మండల సర్వసభ్య సమావేశం...మండలాధ్యక్షుడు సెలవు ప్రకటించడం వల్లే వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో మండల పాలనపై ఉత్కంఠ నెలకొంది. తిరుపతిరూరల్ మండలాధ్యక్షుడు, ఉప మండలాధ్యరాలు ఒకేసారి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడాన్ని అధికారులు ఇప్పటికే అమోదించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మరో ఉప మండలాధ్యక్షుడుగా ఉన్న విడుదల మాధవరెడ్డిని తిరుపతిరూరల్ మండల ఇన్‌చార్జి అధ్యక్షుడుగా బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలో చర్చ సాగుతుంది. ఇదే నిజమైతే తిరుపతిరూరల్ మండల పరిపాలనలో కొత్త అధ్యాయం ప్రారంభమయ్యే అవకాశం ఉందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అధికారిక ప్రకటన ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది.

## శివయ్య సేవలో పలాస ఎంఎల్ఏ



**శ్రీకాళహస్తి, పిబ్రవరి 3 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరుని సేవలో మంగళవారం పలాస ఎంఎల్ఏ గౌతుశిరిష కుటుంబసభ్యులతో పాల్గొన్నారు.ఆమెకు దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో వేదపండితులతో స్వాగతం పలికారు.ఆలయంలో నిర్వహించే మహిమా న్విత రాహుకేతుదోష నివారణ పూజలుజరిపించు కోవాలని కోరారు. వెంటనే ప్రత్యేక టిక్కెట్టులో ఆమెకు సహస్రలింగేశ్వరుని సన్నిధి వద్ద ఏర్పాటు చేసారు. వేదపండితులచే పూజలుజరిపించుకోగా స్వామి అమ్మ వార్ల అంతరాలయ దర్శనంతో పాటు వేదపండితుల ఆశీర్వచనాలు అందించారు.ఏర్పాట్లను ఆలయ ఇన్సె పెక్టర్లువెంకటస్వామి,సుదర్శనంపర్యవేక్షించారు.స్వామిఅమ్మవార్లచిత్రపటాలనుఎపిఆర్ఓ రవి అందించారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

విజయపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

విజయపురం మండల అభివృద్ధి కార్యాలయంలో గురువారం ఉదయం ఎంపీపీ లక్ష్మీపతిరాజు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో రాజేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.



## భాష్యం విద్యార్థి ప్రతిభ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** శ్రీకాళహస్తికి చెందిన భాష్యం పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయిలో జరిగిన పోటీల్లో మొదటి స్థానం సాధించారు. ఆ విద్యార్థిని అభినందిస్తూ మంగళవారం సత్కరించారు. భాష్యం విద్యాసంస్థల సారధ్యంలో జరిగిన లెక్సికన్ లీగ్ ఎస్పెలేండ్ ఒడిస్సి 2025-26 బి పోటీలలో ఎపిలోని తిరుపతి జోన్‌లో శ్రీకాళహస్తి బ్రాంచికి చెందిన 7వ తరగతి చదువుతున్న ఎం.ప్రవాసిని ఛాంపియన్‌గా ఎంపికైనట్లు వివరించారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మెన్ రామకృష్ణ చేతుల మీదుగా బంగారు పతకాన్ని,జ్ఞాపికను అందించారు. ప్రవాసిని ఆంగ్లంతో పాటు సంస్కృతంలో భగవద్గీత పఠనంలో గతంలో రెండు తెలుగురాష్ట్రాలలో అవార్డులందు కోవటం అభినందనీయం అన్నారు.శ్రీకాళహస్తి బ్రాంచి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మోహన్‌బాబుకు ఆహ్వానం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాల యంలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావా లని సినీ నటుడు,నిర్మాత, విద్యానికేతన్ నిర్వాహకులు డాక్టర్ మోహన్‌బాబుకు మంగళవారం ఆలయాధికారులతో పాటు బిజెపి నాయకులు ట్రస్టుబోర్డు సభ్యులు ఆహ్వాన పత్రికను అందించారు.ఆలయాధికారులతో పాటు బిజెపి నాయకులు మంగళవారం మోహన్‌బాబు నివాసంలో కలసి ఆహ్వాన పత్రికను అందించారు. ఆయన్ను కలసిన వారిలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌కుమార్,ఎఇఒ మోహన్, ధర్మకర్తల మండలి సభ్యురాలు వైశాలి,సూపరింటెండెంట్ నాగభూషనం యాదవ్‌లు ఉన్నారు.

## విద్యార్థి సంఘాల నేతల కిడ్నాప్ హేయం ..

మోహన్ బాబు, మంచు విష్ణు లను తక్షణం అరెస్టు చేయాలి .. అంగేరి పుల్లయ్య



**శ్రీకాళహస్తి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** శ్రీవిద్యానికేతన్ లో విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం ఆందోళనకు వెళ్లిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, ఎస్వీయూ నాయకుడు వినోద్ లపై యాజమాన్యం దాడికి దిగి కిడ్నాప్ చేయడం హేయమైన చర్యని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి, కిడ్నాప్ కు వ్యతిరేకంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. విద్యానికేతన్ లో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తల్లి, తండ్రులు ఆరోపిస్తున్నారని పుల్లయ్య తెలిపారు. విద్యార్థి సమస్యలపై ఆందోళన చేపట్టేందుకు వెళ్లిన ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి చేసి కిడ్నాప్ చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. ఇందుకు విద్యానికేతన్ వ్యవస్థాపకుడు మోహన్ బాబును, మంచు విష్ణును బాధ్యులను చేస్తూ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, కుమార్, వేణు, వెంకటేష్, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రేరేపిత దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయాలి

తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



తిరుపతి అర్బన్ పరిధిలోని సర్వే నెంబర్ 496/5లో ఉన్న పంత భూమిలో చట్టబద్ధంగా శాంతియుతంగా ఉండగా ఎమ్మెల్యేకు సంబంధించిన అనుచరులమని హరి శంకర్ ఇతని అనుచరులు కేసులో ఓడిపోయిన వ్యక్తి జీవి రామకృష్ణారావు తరుపున కొంతమంది వ్యక్తులు వచ్చి మమ్మలను భయభ్రాంతులకు గురిచేసి, దాడి చేయడానికి యత్నిస్తున్నారని సాంబ శివరావు బండి కొంతమంది ల్యాండ్ ఓనర్స్ ఆరోపించారు. మంగళవారం స్థానిక తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన చెప్పారు. కడప వ్యక్తులు వచ్చి దౌర్జన్యం చేశారు అనడం అవాస్తవం. భూమి విషయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు అనుకూలంగా ఉన్న ఆ ఉత్తర్వులు ఇంకా అమలులో ఉన్నప్పటికీ చట్టాన్ని చేతులలోకి తీసుకొని ప్రభావాన్ని ఉపయోగించి మాపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఇది చట్టధిక్కారా నేరం కింద భావించి హైకోర్టులో కేసు వేస్తామన్నారు. వాళ్లకి ఎలాంటి పత్రాలు లేకుండా మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయమై ఇప్పటికే పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చామని అయినప్పటికీ రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి చర్యలు ఇలాగే కొనసాగితే, అది సాధారణ పౌరుల భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. మాకు చట్టపరంగా కలిగిన హక్కులను కాపాడాలని, శాంతియుతంగా జీవించే హక్కును రక్షించాలని, రాజకీయ ప్రేరేపిత దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయాలని పోలీస్ శాఖ ను, సంబంధిత ఉన్నతాధికారులను కోరుతున్నామని చెప్పారు. ఈ సమావేశంలో సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం



**తిరుపతి,పిబ్రవరి 3ప్రభాతవార్త:** నగరంలోని పూర్ణకుంభం కూడలి వద్ద మంగళవారం ఉదయం ఆర్టీసి బస్సు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు, నిద్రమత్తులో ఉన్న వ్యక్తి పుట్‌పాత్‌పై నుండి జారిక్రిందపడిన సమయంలో ఆర్టీసి బస్సు తిరుపతి బస్టాండ్ నుండి చిత్తూరుకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు బస్సు వెనుకచక్రాల క్రిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతనిని రుయాకు తరలించేలోపు ప్రాణాలు కోల్పోయాడు,. ఈస్టు పోలీసులు కేసు నమోదు చేశారు.

## పార్టీకోసం కలసికట్టుగా

**తిరుపతి,పిబ్రవరి 3ప్రభాతవార్త:** టిడిపి కోసం కలసికట్టుగా పనిచేద్దామని నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం 1వ డివిజన్ ఇన్‌చార్జికృష్ణయాదవ్‌తో కలసి నాయకులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు.

## ఘనంగా గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవం.



**తిరుపతి విద్య, ఫిబ్రవరి 3 ప్రభాత వార్త** స్థానిక మహతి కళాక్షేత్రంలో గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ,టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి ,జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి మురళీ మోహన్.విద్యా సంస్థల ఛైర్మన్ సురేంద్ర. డైరెక్టర్ నెల్లూరు మాధవి పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ క్రమశిక్షణతో,ఏకాగ్రతతో విద్య ను అభ్యసిస్తే విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులకు విద్య ఎంత ముఖ్యమో క్రీడలు అంతే ముఖ్యం. క్రీడలు వారికి మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకొచారు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వం అని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం పలువురు విద్యార్థులను సత్కరించి ప్రోత్సాహక బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల యాజమాన్యం, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎం బి యూ వర్సిటీ గుర్తింపును రద్దు చేయాలి.



**తిరుపతి విద్య, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులను కిడ్నాప్ చేసిన ఘటనకు బాధ్యులైన మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపును వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఎస్వీయూ ప్రధాన ద్వారం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి మోహన్ బాబుతో పాటు ఆయన కుమారుడు మంచు విష్ణు చిత్రపటాలను దగ్ధం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వర్సిటీలను నడుపుతూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటూ ప్రశ్నించిన వారిపై దాడి చేసి కిడ్నాప్లు చేస్తున్న రౌడీలకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదని విమర్శించారు. వెంటనే యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కన్వీనర్ అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షురాలు పవిత్ర, యూనివర్సిటీ అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి నరసన్నతో పాటు నాయకులు మహేష్ బాబు, నరేంద్ర, వాసు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి టీమ్‌చే అనగాహన కార్యక్రమం



**తిరుపతి విద్య, ఫిబ్రవరి 3 ప్రభాత వార్త** ఎస్ పి డబ్ల్యూ జె సి లో జిల్లా మహిళా పోలీస్ శాఖ శక్తి టీమ్ ఆధ్వర్యం లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి మహిళా డిఎస్పి ఎమ్.శ్రీలత విచ్చేసి విద్యార్థి నులకు ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర అవగాహన కల్పిస్తూ కౌమార దశలో అమ్మాయిలు ఏ విధంగా ఉండాలో బయట జరుగుతున్న పరిణామాల్ని పలు ఉదాహరణలతో సోదాహరణంగా వివరించారు.అదేవిధంగా మహిళల రక్షణ కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం శక్తి టీమ్ ని ఏర్పాటు చేసిందని మహిళలకు ఎక్కడ ఎటువంటి ఆటంకం ఎదురైనా సమాచారం అందిస్తే అక్కడికి వచ్చి తగిన సహాయం అందిస్తామని, నిఘా రక్షణ, త్వరిత ప్రతిస్పందన,శక్తి టీం యొక్క ముఖ్య ఉద్దేశాలని ఇటీవల జరిగిన కొన్ని పరిణామాల్ని ఉదాహపరిస్తూ విద్యార్థులకు చక్కటి అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి మాట్లాడుతూ మీ కుటుంబ సభ్యులకు కూడా తెలియజేస్తూ సమాజంలో అవగాహన కల్పించాలని, మహిళల రక్షణ కోసం పాటుపడుతున్న శక్తి టీం పోలీసులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ మహదేవమ్మ,డాక్టర్ మీనా కుమారి,డా. స్నేహలత కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర బృందం ఎన్ సి సి,ఎన్ఎస్ఎస్ క్రీడా విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

## శాస్త్రీయ పద్ధతులలో సీమ పందుల పెంపకం.



**తిరుపతి విద్య, ఫిబ్రవరి 3 ప్రభాత వార్త** నిరంతర పశువైద్య విద్య సమాచార కేంద్రం,తిరుపతి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "శాస్త్రీయ పద్ధతులలో సీమ పందుల పెంపకం" అను అంశం పైన వ్యవస్థాపక నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమమును 03 నుండి 05, ఫిబ్రవరి 2026 తేదిలలో ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాలలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన 24 మంది ఔత్సాహిక రైతులు, యువత , ఎంటర్ ప్రెన్యూర్లకు నిర్వహిస్తున్నారు. ఈ మూడు రోజుల శిక్షణకు హాజరైన వారికి పందుల పెంపకంకు కావలసిన శాస్త్రీయ పరిజ్ఞానాన్ని థియరీ , ప్రాక్టికల్స్ ద్వారా అవగాహన కల్పిస్తారు.ఈ శిక్షణ కార్యక్రమ మునకు వర్సిటీ ఉపకులపతి డా జె. వి. రమణకు కార్యక్రమమును ప్రారంభించి, ఆయన మాట్లా డుతూ ట్రైనింగ్ కు విచ్చేసిన ప్రతి ఒక్కరు ఇష్టపడి పందుల పెంపకం చేపట్టాలని, శాస్త్రీయ పద్ధతులలో వాటికి గృహవసతి , యాజమాన్య పద్ధతులు పాటిస్తూ, తక్కువ ఖరీదులు దాగా తయారు చేసుకొని ఎక్కువ లాభాలు ఆర్జించాలని మరియు వగర్కెటింగ్ పై మంచి అవగాహన ఉండాలని చెప్పారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో వర్సిటీ విస్తరణ సంచాలకులు డా బి. శోభామణి మాట్లాడుతూ శిక్షణలు నేర్చుకున్న శాస్త్రీయ పరిజ్ఞానంతో మీ ప్రాంతాలలో పందుల పెంపకం చేపట్టి అభివృద్ధి చెంది, పదిమందికి ఆదర్శప్రాయంగా ఉండాలని కారారు.ఈ కార్యక్రమం నందు కార్యక్రమ నిర్వాహకురాలు ప్రొఫెసర్ డా కె. సుజాత, కోఆర్డినేటర్, నిరంతర పనివైద్య, విద్య , సమాచార కేంద్రము, డా యమ్. కళ్యాణ్ చక్రవర్తి, సీనియర్ సైంటిస్ట్, ఏసీఆర్పీ ఆన్ పిగ్స్ , సీసీవీఈసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ స్కిల్స్ పై విద్యార్థులకు శిక్షణ .



**తిరుపతి విద్య ఫిబ్రవరి 3 ప్రభాత వార్త** ఎస్వీయూ గ్రంథాలయ, సమాచార శాస్త్ర విభాగం, 7 ప్రొటెక్ డిజిటల్ ఐటీ సొల్యూషన్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గత మూ డు రోజుల పాటు ఎన్హాన్సింగ్ ఎంప్లాయిబిలిటీ త్రూ సాఫ్ట్ స్కిల్స్ అనే అంశంపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. వర్సిటీ లో జరిగిన ఈ ప్రోగ్రామ్ ముఖ్యఅతిథులుగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుధారాణి హాజరై ఉపాధి, ఉద్యోగావకాశాలను మెరుగుపరిచేందుకు సాఫ్ట్ స్కిల్స్ పై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి భాస్కర్రెడ్డి, ప్లేస్మెంట్ ఇంచార్జి డాక్టర్ ప్రశాంత కుమారి, 7ప్రొటెక్ డిజిటల్ ఐటి సొల్యూషన్స్ హరీష్ బాబు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో రైతులకు అన్ని విధాలుగా మేలు :



**నారాయణవనం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వంలో రైతులందరికి మేలు చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నట్టు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 10.30గంటలకు మండలంలోని బీమునిచెరువు రైతు సేవా కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాదారు పాసుపుస్తకాలను అందించే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన రైతులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ సిఎం జగన్ ఫోటోతో వున్న పాసు పుస్తకాలను తొలగించి, ప్రస్తుత ప్రభుత్వం రాజముద్రతో ప్రచురించిన పాసుపుస్తకాలను అందిస్తున్నట్టు గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని పని చేస్తున్నట్టు చెప్పారు. అలాగే ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలం మంజూరు చేయాలని తహశీల్దారును ఆదేశించారు. కశింమిట్ట ఎన్టీఆర్ కాలనీలో సుమారు 300మంది వరకు 1.5 సెంట్ల లెక్కన ఇంటి పట్టాలను అందించడానికి అవకాశం వుందన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళితే సానుకూలంగా స్పందించారన్నారు. అంతముందు ఎమ్మెల్యేకు బాణ సంచా కాల్చుతూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్, తహశీల్దారు రోజా రాణి, ఎంపిడిఓ అరుణ, ఆర్ఐ అంజనమ్మ, సర్పంచులు ఆరుముగం, రమేష్, విఆర్ఓలు, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ ప్రజాహిత పాలన

ప్రతి రైతుకు సమగ్ర సమాచారంతో పాస్‌బుక్, లోపాలపై తక్షణమే స్పందించి సవరించుకోండి..!

ఎంఎల్ఏ పులివర్తి నాని, రెడ్డివారిపల్లి రైతులకు పాస్‌బుక్‌ల పంపిణీ



**చంద్రగిరి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజాహిత పాలన సాగిస్తున్నట్లు ఎంఎల్ఏ పులివర్తి నాని అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణలో మంగళవారం రెడ్డివారిపల్లి రైతులకు ఎంఎల్ఏ పులివర్తి నాని, ఆర్‌డిఓ రామ్మోహన్, తహశీల్దార్ శివరామసుబ్బయ్య, కూటమి నాయకులు పట్టాదారు పాస్‌బుక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నాటి హద్దులపై కూటమి ప్రభుత్వం సమగ్రవంతంగా రీ సర్వే చేయించి పాస్‌బుక్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో రైతుల పాస్‌బుక్‌లపై వైసిపి నేతల ఫోటోలను ముద్రించుకున్నారని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో రైతులు తమ భూముల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, తప్పులు, పొరబాట్లు వున్నట్లయితే విఆర్‌ఓ దృష్టికి తీసుకువస్తే మోడల్ పాస్‌బుక్‌లో సవరించి ఒరిజినల్ పాస్‌బుక్‌లో నమోదు చేయించి అందిస్తారని అన్నారు. ఈ రీ సర్వేలో 40 మంది రైతులకు రాజముద్రతో కూడిన పాస్‌బుక్‌లను పంపిణీ చేశారు. చంద్రగిరి మండలాన్ని స్వర్ణ చంద్రగిరి మండలంగా ఎంపిక చేయడంలో తనవంతు కృషి చేసినట్లు వివరించారు. కైలాష్ ధామం పూర్తి అయిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం చంద్రగిరి-మంగాపురం, చంద్రగిరి-తొండవాడ రోడ్డు విస్తరణ పనులు చేపడతామని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ఆర్‌డిఓ రామ్మోహన్ మాట్లాడుతూ రీ సర్వేపై ప్రతి గ్రామంలో ముందుగా సమాచారం ఇవ్వబడుతుందన్నారు. ఆ మేరకు రైతులు రీ సర్వే రోజున అధికారులకు సహకరించి ఏవైనా ఇబ్బందులు వున్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకువచ్చి సరిచేసుకోవాలన్నారు. మీ అనుభవంలో వున్న భూములను సైతం రీ సర్వేలో నమోదు చేయించుకోవాలన్నారు.

# తిరుపతి డివిజన్

## కొట్టే సాయికి సత్కారం

కేవీబీ పురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

జనసేన పార్టీ పార్టీ శ్రీకాళహస్తీశ్వర ట్రస్టు బోర్డు చైర్మన్ కొట్టే సాయిప్రసాద్ అనిల్‌రెడ్డిని కేవీబీ పురం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు వి.థామస్, కార్యదర్శి సతీష్, సంయుక్త కార్యదర్శి నరేష్, కిరణ్, మునేంద్ర, విజయకుమార్, రాజేష్, విజయ్, సిద్ధు, పాపయ్య, కూటమి నాయకులు, జనసేన నాయకులు కలసి ఘనంగా గజమాల, కిరీటాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ఆంధ్రప్రదేశ్ గర్వించే స్థాయి వరకు ఎదిగిన కొట్టే సాయి అన్న, ప్రస్తావనం అందరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ముఖ్య అతిథులుగా అనిల్‌రెడ్డి, పులి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి జయప్రకాష్, ఎంజీఎం మేనేజర్ మధు, సత్యవేడు ఎస్సీ సెల్ అధ్యక్షులు వి.సాధు, బాబు, రామచంద్రయ్య, స్టాలిన్, కేవీబీ పురం మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రూ.2లక్షల చెక్ పంపిణీ



**పుత్తూరు రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** పుత్తూరు విడ్స్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం వారి సహకారంతో ప్రధాన మంత్రి సురక్ష బీమా పథకం ద్వారా మృతుని కుటుంబానికి రూ.2 లక్షలు తిరుపతి జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రవి కుమార్ ద్వారా చెక్కుని పుత్తూరు గ్రామీణ బ్యాంకులో అందించారు. పుత్తూరు మండలం ఎగువకనకపాళెం నివాసి వి.సుబ్రహ్మణ్యం రోడ్డు ప్రమాదలో మృతి చెందడంతో భార్య వి.గీతకి చెక్కు అందించారు. ఈ సందర్భంగా పుత్తూరు ఆర్థిక అక్షరాస్యత కేంద్రంలో కౌన్సిలర్ బృందం వి.బాలసుబ్ర హ్మణ్యం రాజు మాట్లాడుతూ ఆర్‌బీఐ సౌజన్యంతో విడ్స్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ద్వారా గ్రామ గ్రామాల్లోకి వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా సీసీ చెంచయ్య, ఏపీజీపీ బ్యాంకు బీఎం సిద్ధార్థ్ గౌతమ్,సీఎఫ్ఎల్ కౌన్సిలర్ కె.బాబు, ఎం.హేమాద్రి, బి.జానకిరామ్, బీసీఎస్ రేవతి, లక్ష్మి పాల్గొన్నారు.

## పట్టుకున్నారు...దర్యాప్తు మరచారు



**సత్యవేడు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** సత్యవేడు పల్లపు వీధిలో ఇటీవల పోలీసు అధికారులు రేషన్ బియ్యాన్ని పట్టుకుని, ఆగమేఘాలపై బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇంత వరకు సరే అయితే ఓ ఇంట్లో దాచి ఉంచిన ఆ రేషన్ బియ్యాన్ని ఎవరు ఎక్కడి నుంచి కొనుగోలు చేశారు...? ఇందులో ప్రధాన సూత్రధారులు ఎందురు..? ఈ రేషన్ అక్రమ రవాణా వెనుక ఎవరు కీలకపాత్ర పోషిస్తున్నారు..అందులో అధికార పార్టీ నేతల ప్రమేముందా...? అన్న ప్రశ్నలకు ఇటు పోలీసుశాఖ...అటు రెవెన్యూశాఖ అధికారుల నుంచి నేటికీ ఎలాంటి సమాధానం లేకపోవడం ఆలోచించాల్సిన విషయం. సుమారు 1070 కేజీలు బియ్యాన్ని పట్టుకున్నారు. కేసు దర్యాప్తు విషయాలను అధికార యంత్రాంగం విస్మరించిందని, ఇలాంటి చర్యల మూలంగానే కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని నిరుపేదలు వాపోతున్నారు. జిల్లా ఎస్పీ, ఇతర అధికారుల పేర్లు మీద కూడా చెడ్డపేరు వస్తోందన్న విషయాన్ని స్థానిక అధికారులు గుర్తించి చర్యలు చేపట్టాలని కూటమి కార్యకర్తలు కోరుతున్నారు.

## ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించండి



**సత్యవేడు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని ప్రభుత్వ ఉద్యోగ సంఘం నేతలు పలువురు స్థానిక ఎమ్మెల్యే ఆదిమూలంకు వినతిపత్రం సమర్పించారు. మంగళవారం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు పలువురు ఎమ్మెల్యేను కలసి సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు అందాల్సిన బకాయిల చెల్లింపు కోసం రోడ్డు మ్యాప్‌ని ప్రకటించాలన్నారు. ఇందుకు తగ్గట్టు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కోరారు. ఒక వేళ నగదు రూపంలో బకాయిల చెల్లింపుకు వీలు కాని పక్షంలో ప్రత్యామ్నాయ అవకాశాలను పరిశీలించాలన్నారు. విశ్రాంత న్యాయమూర్తితో ముగ్గురు సభ్యులతో వేతన సవరణ కమిటీ ఏర్పాటు చేసి మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. అలాగే సీపీఎస్, జీపీఎస్ పెన్షనన విధానం స్థానంలో సామాజిక భద్రత ఉండేలా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పెన్షన్ పథకాన్ని తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఏపీజీఈఏ జిల్లా నేత కిరణ్‌కుమార్, పురుషోత్తం రెడ్డి, ఏపీ రెవెన్యూ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలాజీరెడ్డి, మహిళా సెక్రటరీ చిట్టెమ్మ, త్రివిక్రమరావు, ఈశ్వరయ్య, బలరాం, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు బడ్జెట్ కాపీల దగ్ధం

పుత్తూరు రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:



2026-27 బడ్జెట్‌లో ఐసీడీఎస్‌కు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సందర్భంగా నిధులు కేటాయించడం లో వారికి తగిన విధంగా కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చెందుతూ సీఐటీయూ ఆధ్వర్యంలోపుత్తూరు అంబేడ్కర్ సర్కిల్ వద్ద అంగన్‌వాడీ వర్కర్లు బడ్జెట్ కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కేంద్రప్రభుత్వం పార్లమెంట్‌లో బడ్జెట్ సమావేశాలు సందర్భంగా నిధులు కేటాయించడంలో అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా ఇప్పటికే అంగన్‌వాడీ వర్కర్లు చాలీచాలని జీతాలతో జీవనం గడుపుతున్నారని, దాని తగనట్టు ఈ బడ్జెట్‌లో కూడా అన్యాయం చేయడం సరైనద కాదన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లతో సహా దాదాపు ఒక కోటి మంది స్కీం వర్కర్లు దుస్థితి హక్కులపై పార్లమెంట్‌లో మాట్లాడకపోవడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ విజయకుమారి, మునికుమారి, లలిత, లక్ష్మి, దుర్గ, హైమావతి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టులపై వైసీపీ దొంగనాటకలు తగవు



***తిరుచానూరు. ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*** వైసీపీ పాలనలో సీమకు చేసిందేమి లేదు ఏపీ వన్నెకుల కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్ రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై వైసీపీ రోజుకో దొంగ నాటకాలు ఆడడం తగదని రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ సిఆర్ రాజన్ అన్నారు. మంగళవారం తిరుచానూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమకు పోతిరెడ్డిపాడు నుండి నీటిని విడుదల చేయలేదని నీటి నిల్వ సామర్థం పెంచలేదని వైసిపి అసత్య ఆరోపణలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. వైసీపీ తమ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని విధాల నాశనం చేశారని, సుమారు 102 సాగునీటి ప్రాజెక్టులు రద్దు చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 19 నెలల కాలంలో సుమారు 3870 కోట్ల ఖర్చుతో రాష్ట్రంలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులు జలకళ సంతరించుకుందన్నారు. వర్షపాతం తక్కువగా ఉన్నప్పటికీ రాష్ట్రంలోనే అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు నీటితో సమృద్ధిగా ఉందన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి బాట పట్టిస్తున్న కూటమి పాలకులను అప్రతిష్ట పాలు చేయాలని వైసిపి ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు దిగుతుందన్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు చంద్రబాబును అసభ్య పదజాలంతో దూషించడం దుర్మార్గమన్నారు. ప్రజా సమస్య లపై పోరాడాల్సిన నాయకులు వ్యక్తిగత దూషణలకు దిగడం సిగ్గుచేటన్నారు. జిల్లాలోని మాజీ మంత్రులు రోజా, పెద్దిరెడ్డి, కరుణాకర్ రెడ్డి తమ రాజకీయాల కోసమే దొంగ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు.

## దత్తపీఠంలో సుబ్రమణ్యం స్వామికి ప్రత్యేక పూజలు



***తిరుచానూరు. ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*** తిరుచానూరు సమీపంలోని శ్రీదత్తాత్రేయపురంలో వెలసివున్న శ్రీద త్తాత్రేయ స్వామి వారి ఆలయంలో ప్రతిష్టించబడిన శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి వారి మంగళవారం ప్రత్యేక అభిషే కాలు, విశేష పూజలు నిర్వహించినట్లు శ్రీదత్తాత్రేయ ఆల య వ్యవస్థాపక ధర్మకర్త, ఎస్వీ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ శేషయ్య తెలిపారు. ప్రతి మంగళవారం శ్రీ సుబ్రమణ్యం స్వామికి, ప్రతి బుధవారం వినాయక స్వామికి అదేవిధంగా ప్రతి గురువారం శ్రీదత్తాత్రేయ స్వామి వార్లకు ప్రత్యేక అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. త్వరలో వాహన సమేత సతీ పరివారంగా దర్శనమిచ్చే నవగ్రహాల స్థాపన వుంటుందని, శ్రీదత్తాత్రేయ స్వామి వారి దర్శనంతో సకల శుభాలు జరుగుతాయని ఆలయ ధర్మకర్త శేషయ్య వివరించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ నిర్వాహకులు సుబ్రమణ్యం, ఆలయ పిఆర్వో పుల్లయ్య, అర్చకులు వరప్రసాద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పరశురామేశ్వరుని సేవలో కళ్యాణ్‌రామ్

ఏర్పేడు,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ఏర్పేడు మండలంలోని గుడిమల్లం ఆలయంలో మంగళవారం సినీ నటుడు కళ్యాణ్‌రామ్ స్వామి అమ్మవార్లను దర్శించు కున్నారు. ఆయనకు ఆలయ మహాద్వారం వద్ద ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ బత్తల గిరినాయుడు,ఇఓ రామ చంద్రారెడ్డి సారధ్యంలో వేదపండితులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందిం చారు.ఈ సందర్భంగా చైర్మెన్ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఏప్రిల్‌లో జరుగు తున్న మహాకుంబాభిషేకానికి కళ్యాణ్‌రామ్‌ను ఆహ్వానించగా ఆయన తప్పక వస్తానని స్వామి సేవలో తరిస్తానని భరోసా ఇచ్చినట్లు చైర్మెన్ గిరినాయుడు వివరించారు.

**CHANGE OF NAME**

- I,EMALA SURI(old Name) R/at D.No.16-28, Mukunda Street, Chandragiri, Old Pet, Tirupati Dist, A.P. Have a changed my name to KONETI SURI, W/o Doma Narasimhulu, Henceforth, I will be know as KONETI SURI (New Name)

- I,EMALA MOHAN (Old Name) R/at D.No. 28S15, Indiramma Colony , Daminedu, Tirupati Dist. A.P. I Have changed my name to DOMA NARASIMHULU S/o Doma Munaswamy Naidu, Henceforth, I will be Know as DOMA NARASIMHULU (New Name).

- I, SHEIK RASHEEDABEE (Old Name), R/at D.No.25/102, Koturu,Tanakal, Ananthapuramu, Dist. A.P. I Have Changed my name to SHAIK RASHEEDA BEE, D/o Late Shaik Mastan, Henceforth, I will be Know as SHAIK RASHEEDA BEE (New Name).

# సూళ్ళూరుపేట డివిజన్

## నేత్ర వైద్యశిబిరంలో 25 మందికి ఆపరేషన్లు అవసరం



సూళ్లూరుపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు, దివంగత కసిరెడ్డి రాజారెడ్డి జ్ఞాపకార్థం మంగళవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్యశిబిరం విజయవంతమైంది. అలవల వారి రోటరీ కంటి వైద్యశాలలో నిర్వహించిన ఈ శిబిరంలో 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అరవింద్ ఐ హాస్పిటల్ తిరుపతికి చెందిన డాక్టర్ల సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. 25 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించి వారిని తిరుపతికి ఉచిత శస్త్ర చికిత్సల నిమిత్తం తరలించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు తిరుమలరావు, కార్యదర్శి చక్రవర్తి, క్యాంప్ ఛైర్మన్ డాక్టర్ సాయిబాబా, రొటేరియన్లు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, సుంకర ప్రతిమ, తన్నీరు శేషగిరిరావు, అలవల సుధాకర్‌రావు, నాదెండ్ల శాంతకుమారి, కసిరెడ్డి దయాకర్‌రెడ్డి, కసిరెడ్డి అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

## రేపటి నుండి ఉపాధి పథకం పనుల తనిఖీలు

బాలాయపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు జరిగిన పనుల సామాజిక తనిఖీలు ఈ నెల 5 నుంచి సంబంధిత పంచాయతీలలో జరుగుతాయని ఏపీవో జ్యోతి తెలిపారు. మూడు బృందాలుగా ఏర్పడి సామాజిక తనిఖీ నిర్వహిస్తారు. రికార్డులను పరిశీలిస్తారు అని తెలిపారు. 14 కోట్ల రూపాయలతో జరిగిన 1338 పనులు తనిఖీలు నిర్వహించేందుకు ఎస్ఆర్పి ఎం.లోకేష్, డిఆర్పిలు మాధవయ్య, మనోహర్, నాగరాజు పాల్గొంటారు అని తెలిపారు. గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు సహకరించాలి అని కోరారు.

## ఏపీలో శాంతి భద్రతలు విఫలం

**- కేంద్రం జోక్యం చేసుకోవాలి - ఎంపీ మద్దిల గురుమూర్తి**



వెంకటగిరి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు లక్ష్యంగా దాడులు, అక్రమ కేసులు పెరిగిపోయాయని వెరసి శాంతి భద్రతలు విఫలమయ్యాయని ఎంపీ మద్దిల గురుమూర్తి తెలిపారు. ఇళ్లు, కార్లు తగులబెట్టడం, తప్పుడు కేసులు నమోదు చేసి వేధించడం వంటి దుశ్చర్యలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ పాలనకు బదులు సొంతంగా రూపొందించుకున్న రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నట్లుగా పరిస్థితి మారిందని, దీనివల్ల ప్రజలకు, ప్రతిపక్షాలకు న్యాయం పూర్తిగా దూరమైందని తీవ్రంగా విమర్శించారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజిని ఇళ్లపై జరిగిన దాడులను ప్రస్తావిస్తూ, ఇవి కూటమి ప్రభుత్వ ప్రతీకార రాజకీయాలకు స్పష్టమైన నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని, పోలీసులు నిస్సహాయ స్థితిలో అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ పరిస్థితిపై ప్రధాని, కేంద్ర హోం మంత్రి వెంటనే జోక్యం చేసుకుని ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలను పునరుద్ధరించాల్సిన బాధ్యత తీసుకోవాలని వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు డిమాండ్ చేశారు.

## సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

**- కమాండెంట్ సత్యసాయి ప్రసాద్**



వెంకటగిరి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ అధికారుల సంఘం రూపొందించిన పోలీస్ డైరీ-2026 తొమ్మిదవ ప్రత్యేక పోలీస్ బెటాలియన్ కమాండెంట్ ఈ సత్య సాయి ప్రసాద్ ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ అధికారుల సంఘం రూపొందించారు. తొమ్మిదవ బెటాలియన్ కార్యాలయంలో పోలీసు అధికారులు, అసోసియేషన్ ప్రెసిడెంట్ సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ డైరీలను అధికారులకు, మినిస్ట్రియల్ స్టాఫ్‌కు పంపిణీ చేశారు. ఈ డైరీలో పొందుపరిచిన సమాచారం విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా, మార్గదర్శకంగా ఉంటుందని అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ దళపతి టి. రామకృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం. సులోచన, ఇన్స్పెక్టర్లు, సబ్-ఇన్స్పెక్టర్లు, మినిస్ట్రియల్ స్టాఫ్ సూపరింటె ఒడెంట్లు, అసోసియేషన్ ప్రెసిడెంట్ జి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యేచే ఓపెన్ జిమ్‌కు శంకుస్థాపన

వెంకటగిరి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ముఖ్య అతిథిగా వెంకటగిరి పట్టణంలోని వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమాలు చేనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఉదయం 15వ వార్డు నందు జూనియర్ కళాశాల పరిధిలో ఓపెన్ జిమ్ ఏర్పాటు పనులు ప్రారంభిస్తారు. ఆర్టీసీ డిపో వెనుక 36 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణ పనులు, ఎన్టీఆర్ నగర్‌లోని టిడ్కో ఇళ్ల వద్ద 1 కోటి రూపాయలతో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద చేనేతలకు మగ్గాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

## పేదలకు అన్నదానం

నాయుడుపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: గ్రామ దేవత పోలేరమ్మ ఆలయ నిర్మాణ వ్యవస్థాపకులు స్వర్గీయ నల్లబోతుల నాగరత్నం ఐదవ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మొదటిగా వ్యవస్థాపక వారసులు నల్లబోతుల రామారావు, ఆలయ పెద్ద కాపు అరవభూమి శ్రీనివాసులు రెడ్డి, ఛైర్మన్ నానబాల సుబ్బారావు, పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డిలు నాయుడుపేట గ్రామం దేవత పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాత పోలీస్ స్టేషన్ వద్ద సుమారు 500 మందికి పైగా పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారసులు రామారావు తోపాటు వేణుంబాక సుమన్ రెడ్డి, చాపల వెంకటేశ్వర్లు, కంది శివయ్య, వాల్మీకి, సునీల్ కుమార్, పాపిరెడ్డి రాజశేఖర్, ప్రేమ్, షేక్ జలీల్. పోలూరు హరి ప్రసాద్ రెడ్డి, నల్లబోతుల రవి, మోహన్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

## నేడే గ్రీవెన్స్ క్లినిక్

వాకాడు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: మండల కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో బుధవారం జరిగే స్పెషల్ గ్రీవెన్స్ క్లినిక్ కార్యక్రమంను విజయవంతం చేయాలని తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, రామయ్య చిట్టమూరు, వాకాడు మండలాల వివిధ శాఖల అధికారులు, సిబ్బందిలు తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు. చిట్టమూరు, వాకాడు మండలాలలోని అన్ని పంచాయతీల్లో ప్రజల సమస్యలపై వచ్చేటువంటి ఫిర్యాదులకు తక్షణమే పరిష్కరించబడుతుందని అన్నారు. రెండు మండలాల ప్రజలకు ఆయా పంచాయతీ విఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు తెలియజేయాలని సూచించారు.

## ఎనర్జీ అసిస్టెంట్లను ఏకీకృత కుటుంబ సర్వే

వాకాడు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: మండలంలో స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు నందు పని చేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్లును ఏకీకృత కుటుంబ సర్వే చేయుటకు ఆదేశాలు జారీ చేసారని డిప్యూటీ ఎంపిడిఓ ప్రతిభ రాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ యుఎఫ్ఎస్ సర్వే ఆన్‌లైన్ రిపోర్టు మేరకు ఎనర్జీ అసిస్టెంట్లు ఇంత వరకు ప్రారంభించడం లేదని, వాకాడు మండలం స్వర్ణ గ్రామాల నందు పని చేస్తున్న అసిస్టెంట్లు యుఎఫ్ఎస్ సర్వేను వెంటనే ప్రారంభించి కార్యాలయానికి తెలియజేయాలని కోరారు. లేని పక్షంలో చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.

## మోహన్ బాబు, మంచు విష్ణులను తక్షణం అరెస్టు చేయాలి

**-తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు డిమాండ్**

తిరుపతి కలెక్టరేట్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :శ్రీ విద్యానికేతన్ లో అనేక సమస్యలపై ఆందోళనలకు సిద్ధమైన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, ఎస్వీయూ నాయకుడు వినోద్‌లను శ్రీవిద్యానికేతన్‌కు చెందిన కొందరు జిల్లా కలెక్టరేట్ వద్దే దౌర్జన్యంగా కిడ్నాప్ చేసి తమ వాహనాల్లో తీసుకువెళ్లడాన్ని కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు తీవ్రంగా ఖండించారు. సినిమా తరహాలో నిజజీవితంలో కూడా చట్టవ్యతిరేకమైన పనులు చేసి తప్పించుకోవచ్చని శ్రీ విద్యానికేతన్ వ్యవస్థాపకుడు మోహన్ బాబు, ఆయన కుమారుడు మంచు విష్ణు బావించినట్లు ఉందన్నారు. విద్యార్థులను భయబ్రాంతులకు గురిచేసి తమ పబ్బం గడుపుకోవాలని చూడటం హేయమైన చర్య అన్నారు.తక్షణం దీనిపై పోలీసులు విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షి ంచాలన్నారు.

## బుగ్గవీధిలో విచిత్రమైన దొంగతనం



రేణిగుంట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: పట్టణంలోని బుగ్గ వీధిలో కల్పన ఇంట్లో తాళం తెరిచి దర్జాగా దొంగ ప్రవేశించి దాదాపు 47 గ్రాముల బంగారు నగలను తస్కరించిన సంఘటన సోమవారం జరిగింది. స్థానికుల కథనం మేరకు బుగ్గ వీధిలో కాపురం ఉంటున్న కల్పన ఇంటికి తాళం వేసి ఇంటి తాళాలను కిటికీ సందులో ఎప్పుడూ పెట్టే చోట పెట్టి పనికి వెళ్ళింది. ఇది కొంత కాలంగా గుర్తిస్తున్న వ్యక్తులు ఆమె ఇప్పట్లో రాదని నిర్ధారించుకుని తలుపుకు వేసిన తాళం తెరిచి దర్జాగా ఇంట్లోకి ప్రవేశించాడు. బీరువాలో ఉన్న 47 గ్రాముల రెండు జతల గాజులు, చైను, ఉంగరం దొంగలించాడు. బయటకు వచ్చి యధావిధంగా ఇంటికి తాళం వేసి తాళం చెవులను కిటికీ వద్ద తీసిన చోటే పెట్టి, తనతో సీసాలో తెచ్చుకున్న కొబ్బరినీళ్లు తాగి బాటిల్, అక్కడే ఉన్న స్టూల్‌పై పెట్టి చిన్నగా జారుకున్నాడు. ఇంటికి వచ్చిన కల్పన తలుపులు తెరిచి ఇంట్లోకి వెళ్లి తనకు వచ్చిన జీతం డబ్బుల బీరువాలో పెట్టడానికి బీరువా తెరవడంతో అందులో ఉన్న బంగారు పెట్టిన పర్సును దొంగలించినట్లు గుర్తించి లబోదిబోమంది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అర్బన్ పోలీసులు అర్బన్ సీఐ జయచంద్ర ఆదేశాలతో హుటాహుటిన ఎస్సై ధర్మారెడ్డి ఆధ్వర్యంలో సంఘటనా స్థలం చేరుకొని దొంగతనం జరిగిన తీరును తెలుసుకొని ఆశ్చర్యపోయారు. బాధితురాలి అమాయకత్వానికి, దొంగలించిన వ్యక్తి తెలివితేటలకు స్థానికులు ముక్కుపై వేలు వేసుకున్నారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీములను పిలిపించి దొంగను పట్టుకోవడానికి పోలీసులు ప్రయత్నాలు ప్రారంభించారు.

## రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు

**- ప్రతి నెల మొదటి వారంలోపు జిఎస్టీ చెల్లింపుకు చర్యలు - నెలలో జిఎస్టీ వసూలుపై జాబితా - అధికారులతో కలెక్టర్ సుమిత్‌కుమార్ సమీక్ష**



చిత్తూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: జిల్లాలో 100 కోట్ల రూపాయల మేరకు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని ప్రత్యేక సమావేశభవనంలో మంగళవారం కలెక్టర్ సుమిత్ కుమార్ జిఎస్టీ అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పిఎం-అభయ్ పథకం కింద గృహ నిర్మాణ శాఖలో అమలు జరుగుతున్న అన్ని పనులను వెబ్ పోర్టల్‌లో నమోదు చేసి వాటికి సంబంధించిన జిఎస్టీ నమోదును పూర్తి స్థాయిలో ఆలస్యం లేకుండా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే జిఎస్టీ చెల్లింపులకు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఆలస్యం జరుగుతుండటంతో చెల్లింపులు, డేటాపై ప్రభావం పడుతోందన్నారు. చిన్న మొత్తాల పనులకైనా శాఖల మధ్య సమన్వయం అవసరమని, అధికారులు పరస్పరం మాట్లాడుకుని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అలాగే నకిలీ పన్ను చెల్లింపుదారులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. కుప్పం నియోజకవర్గ పరిధిలో రూ.29 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయన్నారు. అలాగే వాణిజ్య పన్నుల శాఖ ద్వారా గుర్తించబడి బకాయిలు వున్న పన్ను చెల్లింపుదారుల పన్ను లావాదేవిలను నిషేధించడానికి చర్యలు చేపట్టాలన్నారు. డిఆర్ఓ, రిజిస్ట్రేషన్ అధికారి, సబ్ రిజిస్ట్రార్ ఆధ్వర్యంలో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించాలని, దీని ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న రిజిస్ట్రేషన్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మోహన్‌కుమార్, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ రవీంద్రనాథరెడ్డి, డిప్యుటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ పరదేశినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతను పెంపొందించిన... శతావధాని బ్రహ్మశ్రీ భరత్ శర్మ



తిరుపతి,పిబ్రవరి 3ప్రభాతవార్త: శతావధాని బ్రహ్మశ్రీ ఉప్పల ధడియం భరత్ శర్మ గజేంద్ర మోక్షం ప్రవచనం ప్రేక్షకులను ఆధ్యాత్మికతలో ఓలలాడించింది .టీటీడీ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో తిరుపతి అన్నమా చార్య కళా మందిరంలో శతావ ధాని, ప్రవచనకర్త బ్రహ్మశ్రీ ఉప్పలధడియం భరత్ శర్మ గజేంద్ర మోక్షం ప్రవచనం నిర్వహించారు. కరి దిగుచు మకరి సరసికి, కమలాక్షు నర్చించు కరములు కరములు, వంటి రాగయుక్తంగా సాగిన పోతనమాత్యుల పద్యాలతో కూడిన గజేంద్ర మోక్షం ప్రవచనం ఆహుతులను అలరించాయి. ఆయన ప్రవచనానికి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు రాయలసీమ రంగస్థలి కార్యదర్శి కేఎన్ రాజ అన్నమాచార్య ప్రాజెక్టు కో ఆర్డినేటర్ కోకిల, రంగస్థలి కళాకారులు పొన్నాల జెజిరెడ్డి శాంబోల హరినాథ్ పురోహితుడు సురేష్ స్వామి తొండమనాటి సుబ్రహ్మణ్యంరెడ్డి టీచర్ తిరుమలయ్య లోక ప్రభాకర్ నాయుడు భరత శర్మ ను ఈ సందర్భంగా సత్కరించారు.

## సిసి కెమెరాల ఏర్పాటు త్వరగా పూర్తి కావాలి : కమిషనర్



తిరుపతి,పిబ్రవరి 3ప్రభాతవార్త: అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నగరంలో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు, సిసి కెమెరాల ఏర్పాటు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ ఎం.డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజనీరింగ్, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న ఈ సెంటర్ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ లోపు పూర్తిచేయాల్సిన పనులు ఇంకా ఎందుకు పూర్తి చేయలేదని అధికారులను ప్రశ్నించారు. అధికారులు సమన్వయం చేసుకుని పనులు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమోళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈ.ఈ.రవి, డి.ఈ.రాజు, ఎన్ఈసి సంస్థ జనరల్ మేనేజర్ అనురాగ్ సక్సెనా, సతీష్ కుమార్, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాయలసీమకు జగన్ చేసింది శూన్యం : ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్



పుత్తూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : రాయలసీమకు అయిదేళ్ల పాటు తీరని ద్రోహం చేసిన జగన్‌రెడ్డి నేడు దీక్షల పేరుతో డ్రామాలకు తెర తీశారని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం 19 నెలల పాలనలో రాయలసీమలో సాగు నీటి ప్రాజెక్టుల కోసం సుమారు 8 వేల కోట్లు ఖర్చు పెట్టారని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రూ. 3780 కోట్లతో హంద్రీ - నీవా పనులు పూర్తి చేసి, 40టిఎంసిల నీటిని తరలించారని తెలిపారు. రాయలసీమకు వైఎస్ఆర్, జగన్ చేసింది శూన్యమన్నారు. కూటమి ప్రభుత్వంలో రాయలసీమలోని సాగు నీటి ప్రాజెక్టుల్లో దాదాపు 464 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యానికి గాను 366 టిఎంసిల నీటిని నిల్వ చేసి రికార్డ్ సృష్టించారని తెలిపారు. 1983లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా వున్నపుడు రాయల సీమ కరువు సమస్యకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా చర్యలు ప్రారంభిస్తే...ఆ లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా చంద్రబాబు ప్రాజెక్టులకు రూపకల్పన చేసి అమలు చేశారన్నారు. తెలుగు గంగ, హంద్రీ-నీవా, గాలేరు-నగరి, వెలుగోడు, కెసి కెనాల్, ఎన్ఆర్‌బిసి, అవుకు, బ్రహ్మసాగర్ వంటి ప్రతి ప్రాజెక్ట్ వెనుక ఎన్టీఆర్, చంద్రబాబుల సంకల్పం కనిపిస్తాయన్నారు. కృష్ణా జలాల్లో 512 టిఎంసిల నీటిని కెసిఆర్‌తో ఒప్పించి సంతకం చేయించి చంద్రబాబు సాధిస్తే, సెక్షన్ 3పై జగన్ రెడ్డి అపెక్స్ కౌన్సిల్‌లో వాదనలు వినిపించకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని ఆరోపిం చారు. తన అయిదేళ్ల పాలనలో జగన్ రెడ్డి 102 ప్రాజెక్టులను రద్దు చేసి రాయలసీమను ఎడారి చేశారని విమర్శించారు. రాయలసీమ పథకానికి ఎలాంటి అనుమతులు లేకపోయినా రూ. 3825 కోట్ల అంచనా వ్యయంతో రూ. 900 కోట్ల రూపాయల మట్టి పనులు చేసి బిల్లులు చెల్లించుకున్నారని తెలిపారు. 2020లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలతో పనులు నిలిచిపోయాయని గుర్తు చేశారు. జగన్ రెడ్డి తన పాలనలో రూ.12లక్షల కోట్ల బడ్జెట్‌లో రాయలసీమ సాగు నీటి ప్రాజెక్టులకు కేవలం రూ. 2000 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని తెలిపారు. రాయలసీమ సాగు నీటి ప్రాజెక్టుల కోసం 2014-19లో చంద్రబాబు ప్రభుత్వం రూ. 12,011 కోట్లు, ప్రస్తుతం 19 నెలల్లో రూ. 8000 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. జగన్ ఇసుక దోపిడీకి అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుని పోయి 39 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ఫించా డ్యామ్ దెబ్బతిందని, అలగనూరు జలాశయం గట్టు కిందకు కుంగిపోయిందని, అవుకు జలాశయం నిర్వహణను గాలి కొదిలేశారని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి ఏడాది సముద్రంలో కలిసిపోతున్న సముద్రం నీరు సుమారు 3000 టిఎంసి నీటిలో 200 టిఎంసిల నీటిని ఎత్తి పోయడం ద్వారా రాయలసీమ నీటి అవసరాలను శాశ్వతంగా తీర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు.

## నేడు గ్రంథాలయ ఛైర్మన్ ప్రమాణస్వీకారం



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన రెడ్డివారి గురువారెడ్డి ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా బుధవారం ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం తిరుపతి లోని అన్నమయ్య సర్కిల్ వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా నాయకులు పార్టీ కార్యకర్తలకు వివిధ స్థాయిలో ఉన్నటువంటి నాయకులకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ ఈ యొక్క ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సింది కోరారు.అదేవిధంగా మండల పార్టీ ఏర్పేడు అధ్యక్షులు నాగరాజు నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పున్నారావు, కామేష్ యాదవ్ ఏర్పేడు సింగల్ విండో అధ్యక్షుడు మహేష్ రెడ్డి ,ఏర్పేడు ఎక్స్ వైస్ఎంపీపీ మురుగన్, పార్టీ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, తులసి కుమార్ తదితరులు ఈ ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లను పర్యవేక్షించి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు ప్రజలు వచ్చి విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## ఒకే నంబరుతో రెండు బోరు లారీలు

**-సీజ్ చేసిన ఎంవిఐ**






పలమనేరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: ఒకే నంబరు ప్లేట్‌లతో ఉన్న రెండు బోరు డ్రిల్లింగ్ లారీలను పలమనేరు ఎంవిఐ మధుసూధన్‌రెడ్డి సీజ్ చేశారు. సోమవారం రాత్రి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో రెండు బోరు లారీలు నిలిపి ఉండగా అందిన సమాచారం మేరకు ఎంవిఐ సిబ్బందితో దాడి చేశారు. కర్నాటక రిజిస్ట్రేషన్‌తో ఉన్న జై క్రిష్ణ బోర్‌వెల్ పేరుతో ఉన్న కెఎ 01 ఎంటి 6499 నంబరు గల లారీ రిపేరు కోసం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో నిలిపి ఉన్నారు. కొంతసేపటికి ఇదే నంబరుగల మరో లారీ వచ్చి షెడ్‌వద్ద నిలిచింది. దీంతో అనుమానం వచ్చి లారీ షెడ్ నిర్వాహకులు వెంటనే ఎంవిఐకి సమాచారం ఇచ్చారు. ఎంవిఐ పరిశీలించగా ఇంజన్ నంబర్లు, ఛేజ్ నంబర్లు ఒకే విధంగా ఉన్నాయి. అంటే టాక్సులు చెల్లించకుండా ఒకే నంబరుతో రెండు బోరు లారీలు నడుపుతున్నట్లు తేలింది. ఎంవిఐ బోరులారీలను తనిఖీ చేస్తుండగా ఒక బోరులారీతో తప్పించుకు పోవడానికి డ్రైవర్ ప్రయత్నించారు. ఐతే ఎంవిఐ చాకచర్యంగా చేజ్‌చేసి లారీని పట్టుకున్నారు. సీజ్ చేసిన బోరు లారీలను ఆర్టీసీ డిపోకు తరలించారు. ఎంవిఐ మాట్లాడుతూ ఈ బోరు లారీలు ఎన్ని రోజులుగా ట్యాక్సులు చెల్లించకుండా నడుపుతున్నారో తేలిపోతుందన్నారు. మొత్తం ట్యాక్సులు వసూలు చేసి చట్ట ప్రకారం చర్యలు గైకొంటామని తెలిపారు.

## గ్రామానికి గర్వకారణంగా నిలిచిన కరాటే క్రీడాకారులు



సత్యవేడు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: ఇరుగుళం గ్రామానికి చెందిన బందిలి రంగారావు(హెడ్ కానిస్టేబుల్-ఏఆర్ కుమారులు జనవరి 30, 31, ఫిబ్రవరి 1 తేదీలలో విశాఖపట్నం స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 9వ అంతర్జాతీయ కరాటే పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరచి మెడల్స్ కైవసం చేసుకున్నారు. 13 సంవత్సరాల విభాగంలో పాల్గొన్న ఆర్.జోగేష్, కరాటే కట్ట విభాగంలో ప్రథమ స్థానం(గోల్డ్ మెడల్)తో పాటు కరాటే కుమితే విభాగంలోకూడా ప్రథమ స్థానం(గోల్డ్ మెడల్) సాధించి రెండు బంగారు పతకాలు అందుకున్నారు. అదే విధంగా 7సంవత్సరాల విభాగంలో పోటీపడిన ఆర్.శశిప్రీతమ్, కరాటే కట్ట విభాగంలో ప్రథమ స్థానం(గోల్డ్ మెడల్),కరాటే కుమిత విభాగంలో ద్వితీయ స్థానం(సిల్వర్ మెడల్) సాధించి ప్రశంసలు అందుకున్నారు. ఈ విజయంతో బందిలి కుటుంబంతో పాటు ఇరుగుళం గ్రామ ప్రజలు గర్వం వ్యక్తం చేస్తూ చిన్నారులను అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

## శివయ్య సేవలో కళ్యాణ్‌రామ్

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:శ్రీకాళహస్తీశ్వరుని సేవలో చలన చిత్రనటుడు నందమూరి కళ్యాణ్ రామ్ సహచరులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆయన ఇక్కడి ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. తెలుగుదేశం నాయకులు వెంటనే ఆలయాధికారులతో సంప్రదించి ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజా టిక్కెట్లును కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులచే ప్రత్యేకంగా పూజలుజ రిపించారు. ఏర్పాట్లను ఆలయాధికారులు ఎపిఆర్ఓ రవి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ వెంకటస్వామి, తెలుగుదేశం పార్టీకి చెందిన దుర్గా ప్రసాద్, బాలాజి,ఖాదర్‌లు పర్యవేక్షించారు.

## తిరుపతి జిల్లాలో పోలీస్ 30 యాక్టు అమలు



తిరుపతి,పిబ్రవరి 3ప్రభాతవార్త: శాంతి భద్రతల పరిరక్షణ లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తిరుపతి జిల్లా పరిధి లో నెల రోజుల పాటు 30 పోలీస్ చట్టం అమలులో ఉందని జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ప్రకటించారు. తిరుపతి జిల్లా పరిధిలో వివిధ రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థలు ఒకే సమయంలో, ఒకే ప్రదేశంలో ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించే అవకాశాల వల్ల శాంతి భద్రతలకు భంగం కలిగే పరిస్థితులు ఏర్పడే అవకాశ ముందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఈ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. తిరుపతి జిల్లా పరిధిలో ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించడంపై నియంత్రణలు అమల్లో ఉంటాయన్నారు. ప్రజా ప్రదేశాల్లో ఏదైనా సభ ,ఊరేగింపు నిర్వహించదలచిన పక్షంలో ముందస్తుగా సంబంధిత అధికారుల నుండి లిఖితపూర్వక అనుమతి తప్పనిసరిగా పొందవలసి ఉంటుందన్నారు. దరఖాస్తులో సభ/ర్యాలీ నిర్వహించే ప్రదేశం, సమయం తదితర వివరాలు స్పష్టంగా పేర్కొనాలి. పరిస్థితులను బట్టి మంజూరు చేసిన అనుమతిని ఎప్పుడైనా రద్దు చేసే హక్కు పోలీసు శాఖకు ఉంటుంది. వివాహాలు, అంత్యక్రియలు వాటికి సంబంధించిన కార్యక్రమాలకు ఈ ఉత్తర్వులు వర్తించవని పేర్కొన్నారు.ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై పోలీస్ యాక్ట్ -1861 ,ఇతర వర్తించే చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## పి4 లో మేము సైతం శ్రీమారుతి హాస్పిటల్

**- కలిసికట్టుగా పేదరికాన్నీ నిర్మూలిద్దాం**

**- శ్రీ మారుతి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మారుతి కృష్ణ**




తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీ 4 కార్యక్రమంలో శ్రీ మారుతి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మారుతి కృష్ణ ఆధ్వర్యంలో మేము సైతం అంటూ ముందడుగు వేసింది. ఈ మేరకు ఆయన కలిసికట్టుగా పేదరికం నిర్మూలిద్దామని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మంగళవారం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీ మారుతి హాస్పిటల్, తిరుపతి ఐఎంఏ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం రోడ్డు లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యుపిహెచ్‌సి) నందు గల 217 బంగారు కుటుంబాలకు ఉచితంగా పి4 మెగా వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ఉచితంగా అందించడమే కాక దాదాపు రూ. 2,600 విలువ చేసే వైద్య పరీక్షలను కూడా ఉచితంగా నిర్వహించారు. అదేవిధంగా వైద్యుని సలహా మేరకు ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మారుతీ కృష్ణ మాట్లాడుతూ వికసిత్ భారత్ ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర 2047లో భాగంగా తిరుపతి నియోజకవర్గ పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్య ఆదేశాల మేరకు పి4 పేదరిక నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వారు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 2116 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్ పీ 4 అనే కార్యక్రమం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యం చేసి జనాభాలోని అత్యంత సంపన్నులైన 10 శాతం మంది, పేద కుటుంబాల్లో అట్టడుగున ఉన్న 20 శాతం మందికి నేరుగా సాయం చేయడం ద్వారా పేదరికాన్ని నిర్మూలించొచ్చు అనే మంచి ఉద్దేశాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అందులో భాగంగానే తమ వంతు సాయంగా నేడు మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలోనూ, సేవా కార్యక్రమాలు నిర్వహించడంలోనూ శ్రీ మారుతీ హాస్పిటల్ ఎప్పుడు ముందుంటుందని డాక్టర్ మారుతి కృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మారుతి హాస్పిటల్ ప్రముఖ అడ్వాన్స్డ్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ నరసింహ, కార్డియాలజీ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, జనరల్ మెడిసిన్ డాక్టర్ హనీషా, తిరుపతి ఐఎంఏ అధ్యక్షులు ఏఆర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్యాంబాబు, డాక్టర్ ఆర్ఆర్ రెడ్డి, యుపిహెచ్‌సి వైద్యులు క్రాంతి కుమార్, కన్సల్టెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ టీం సభ్యులు, శ్రీ మారుతి హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.